Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699


# రాజధాని వార్తలు

## RAJADHANI VARTALU





అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 329 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily) మంగళవారం, 18 - 8 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం: 2015

# రెండేళ్ల పాలనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రోగ్రెస్ రిపోర్ట్

**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆర్థిక పరిస్థితిపై ప్రోగ్రెస్ రిపోర్ట్‌ను మీడియాకు ప్రజెంట్ చేసిన సీఎం చంద్రబాబు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ...2019-24 మధ్య కాలంలో నాటి ప్రభుత్వం ప్రజలను వేధించింది. ఆ ప్రభుత్వం ప్రజలను అణగదొక్కింది.. దీంతో నిశ్శబ్ద విప్లవం వచ్చింది. 57 శాతం ఓట్లు మాకు వచ్చాయి.. 94 శాతం స్ట్రైక్ రేటుతో సీట్లు సాధించాం. ఎన్డీఏ కూటమిగా ప్రజల్లోకి వెళ్లాం.. మాసివ్ విక్టరీ సాధించాం. ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత ఏడు శాఖలపై శ్వేతపత్రాలు విడుదల చేశాం. ఇప్పుడు రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్నాం... ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని వివరిస్తూ ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇస్తున్నాం. ఇరిగేషన్, స్టీల్, ఏఐ, ఐటీ, ఫార్మా వంటి రంగాలను ఉత్తరాంధ్రలో అభివృద్ధి చేస్తున్నాం. 2014లో విభజన జరిగింది... ఏపీ వ్యవసాయాధారిత రెవెన్యూ రాష్ట్రంగా ఏర్పడింది. రాజధానిని కోల్పోయాం... ఎక్కడ ఉండాలో కూడా తెలియని పరిస్థితి.. బస్సులో బస చేసి పాలన చేపట్టాం. విభజన సందర్భంగా వచ్చిన నష్టాన్ని భరించాం... కానీ 2019-24 మధ్యలో విధ్వంసం జరిగింది. వ్యవస్థలను నిర్వీర్యం చేశారు... ప్రజలు, అధికారులు, పోలీసులు అంతా భయపడిపోయే పరిస్థితి.?్న అన్ని వ్యవస్థలపై దాడి చేశారు.. ఏపీ బ్రాండ్‌ను కూడా దారుణంగా దెబ్బతీశారు. ఇతర ప్రాంతాల్లో ఏపీ వాసులంటే చిన్న చూపు చూసే పరిస్థితి వచ్చింది. ఏపీలో తమ కంపెనీలను పెట్టమని పారిశ్రామిక వేత్తలు పారిపోయిన పరిస్థితి. ఆదాయం రావాలన్నా అభివృద్ధి జరగాలన్నా పెట్టుబడులు రావాలి. ఉమ్మడి రాష్ట్రంలో తలసరి ఆదాయం రూ.95,231గా ఉంది. విభజన తర్వాత తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,104గా ఉంది... ఏపీ రూ.93,903కు పడిపోయింది. రెండు రాష్ట్రాల మధ్య తలసరి ఆదాయంలో రూ.30,201 గ్యాప్ ఏర్పడింది. రాజధానిని కోల్పోవడం వల్ల, ఎక్కువ జనాభా, తక్కువ ఆదాయ వనరులతో రాష్ట్రం ఏర్పడడంతో ప్రజల తలసరి ఆదాయం తగ్గిపోయింది. ఈ పరిస్థితి నుంచి అభివృద్ధి చేసేందుకు కష్టపడ్డాం. ఇలాంటి పరిస్థితులు ఉండగానే 30.5 శాతం మేర సీఏజీఆర్ వృద్ధి జరిగింది... ఇది చారిత్రాత్మకం. జీఎస్డీపీ 13.5 శాతంగా ఉంది. అప్పుల జీఎస్డీపీ రేషియో 28.38 శాతంగా ఉంది. అభివృద్ధి



చేస్తూ రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలిగాం కాబట్టి.. ఏపీ, తెలంగాణల మధ్య ఉన్న రిసోర్స్ గ్యాప్ 10 శాతం నుంచి 8 శాతానికి తీసుకురాగలి 2 శాతం మేర గ్యాప్ తగ్గించాం. 2024 ఎన్నికల్లో రాష్ట్రాన్ని పునర్ నిర్మిస్తామని చెప్పాం... బ్రాండ్ ఏపీని తిరిగి వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చాం. ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రయత్నించాం...వాటిని నెరవేరుస్తున్నాం...ఎవ్వరూ ఊహించని విధంగా చెప్పిన విధంగా.. చెప్పిన తేదీల్లో సంక్షేమాన్ని అమలు చేస్తున్నాం. ఆదాయం రావాలంటే అభివృద్ధి రావాలి.. దానికి ప్రాధాన్యత ఇస్తున్నాం. సుస్థిరత కోసం అన్ని రకాల చర్యలు తీసుకున్నాం... కొత్త పాలసీలను ప్రవేశపెట్టాం. 2014-19 మధ్య కాలంలో జీఎస్డీపీ గ్రోత్ ఏపీ 13.50 శాతంగా ఉంటే.. తెలంగాణలో 13.70 శాతంగా ఉంది. 2019-24 మధ్య కాలంలో ఇదే జీఎస్డీపీ గ్రోత్ ఏపీ 10.30 శాతానికి పడిపోయింది...తెలంగాణ 11.40 శాతంగా ఉంది. 2024-26 విషయానికొచ్చేసరికి ఏపీ జీఎస్డీపీ గ్రోత్ 11.30 శాతంగా ఉంటే... తెలంగాణ 10.70 శాతంగా ఉంది. 2019--24 మధ్య రాష్ట్ర ఆర్థిక వృద్ధి మందగించింది. 2014-19లో ఉన్న వృద్ధిరేటును కొనసాగించి ఉంటే ఏపీకి అదనంగా రూ.6.94 లక్షల కోట్ల జీఎస్డీపీ వచ్చేది. 13.5 శాతం వృద్ధిరేటు కొనసాగి ఉంటే అదనంగా రూ.76,195 కోట్ల ఆదాయం సమకూరేది.?్న రెవెన్యూ పెరిగేది.. అప్పులు చేసే పరిస్థితి తప్పేది. తెలంగాణతో తలసరి ఆదాయ అంతరం 2018-19లో రూ.55,817 ఉండగా.. 2023-24 నాటికి రూ.1,06,854కు పెరిగింది. 2025-26లో తలసరి ఆదాయం రూ.2,94,507గా ఉంది. 2014-19 సగటు వృద్ధిరేటు 13.21 శాతమే కొనసాగి ఉంటే 2025-26లో ఏపీ తలసరి ఆదాయం రూ.3,67,115 ఉండేది. ప్రభుత్వం మారినందు వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టమిది. ప్రభుత్వం సరిగా ఉంటే ప్రజల జీవితాలు మారుతాయి. సరైన నాయకత్వం ఉంటే అందరి జీవితాలు బాగుంటాయి. 2014-19 మధ్య కాలంలో అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టుగా నిర్మాణానికి శ్రీకారం చుట్టాం...పట్టిసీమ ఎత్తిపోతల పథకం పూర్తి చేశాం. పోలవరం పనులు 72 శాతం వరకు పూర్తయ్యాయి... నాలుగు విమానాశ్రయాల విస్తరణ.. మరో రెండు కొత్త విమానాశ్రయాల పనులు ప్రారంభించాం. మూడు పోర్టు పనులకు శ్రీకారం చుట్టాం... రహదారి నెట్‌వర్క్‌లో 4,387 కి.మీ. విస్తరణ... కియా, ఏషియన్ పెయింట్స్, ఇసుజు, ఫాక్స్‌కాన్ వంటి భారీ పెట్టుబడులను ఆకర్షించాం. విశాఖ-చెన్నై, చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ల పనులు ప్రారంభించాం. 2019-24 మధ్యన అమరావతి పనులు నిలిచిపోయాయి.. పోలవరం డయాఫ్రం వాల్ దెబ్బతింది. విద్యుత్ రంగంలో పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ల రద్దుతో ఇబ్బందులు ఏర్పడ్డాయి. విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేశారు.. రూ.32 వేల కోట్లు భారం వేశారు. రూ.1.30 లక్షల కోట్లకు అప్పును పెంచారు. విద్యుత్‌ను వినియోగించుకోకుండా రూ.9 వేల కోట్లు చెల్లింపులు జరిపారు. ఆదాయం రావాలన్నా అభివృద్ధి జరగాలన్నా పెట్టుబడులు రావాలి. ఉమ్మడి రాష్ట్రంలో తలసరి ఆదాయం రూ.95,231గా ఉంది. విభజన తర్వాత తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,104గా ఉంది... ఏపీ రూ.93,903కు పడిపోయింది. రెండు రాష్ట్రాల మధ్య తలసరి ఆదాయంలో రూ.30,201 గ్యాప్ ఏర్పడింది. రాజధానిని కోల్పోవడం వల్ల, ఎక్కువ జనాభా, తక్కువ ఆదాయ వనరులతో రాష్ట్రం ఏర్పడడంతో ప్రజల తలసరి ఆదాయం తగ్గిపోయింది. ఈ పరిస్థితి నుంచి అభివృద్ధి చేసేందుకు కష్టపడ్డాం. జీఎస్డీపీ 13.5 శాతంగా ఉంది. అప్పుల జీఎస్డీపీ రేషియో 28.38 శాతంగా ఉంది. అభివృద్ధి చేస్తూ రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలిగాం కాబట్టి.. ఏపీ, తెలంగాణల మధ్య ఉన్న రిసోర్స్ గ్యాప్ 10 శాతం నుంచి 8 శాతానికి తీసుకురాగలి 2 శాతం మేర గ్యాప్ తగ్గించాం. 2024 ఎన్నికల్లో రాష్ట్రాన్ని పునర్ నిర్మిస్తామని చెప్పాం... బ్రాండ్ ఏపీని తిరిగి వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చాం. ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రయత్నించాం... వాటిని నెరవేరుస్తున్నాం... ఎవ్వరూ ఊహించని విధంగా చెప్పిన విధంగా.. చెప్పిన తేదీల్లో సంక్షేమాన్ని అమలు చేస్తున్నాం. ఆదాయం రావాలంటే అభివృద్ధి రావాలి.. దానికి ప్రాధాన్యత ఇస్తున్నాం. సుస్థిరత కోసం అన్ని రకాల చర్యలు తీసుకున్నాం... కొత్త పాలసీలను ప్రవేశపెట్టాం. చెప్పినవన్నీ ఇచ్చాం.. కొన్నింటి విషయాల్లో చెప్పిన వాటి కంటే ఎక్కువే చేశాం. పేద-ధనికుల మధ్య ఆర్థిక అసమానతలు తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సాధికారత కోసం ప్రయత్నిస్తున్నాం... వారికి చక్కటి విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. బడుగుల పిల్లల కోసం ఐఐటీ, నీట్, యూపీపీఎస్సీ వంటి పోటీ పరీక్షలకు ప్రిపేర్ చేస్తున్నాం. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో భారీ ఎస్‌హెచ్‌జి నెట్‌వర్క్ ఏర్పాటు చేశాం. 2026-27లో 5 లక్షల మహిళా పారిశ్రామిక వేత్తలను తీర్చిదిద్దే లక్ష్యంగా పని చేస్తున్నాం...దీనికోసం రూ.2,246 కోట్ల మేర క్రెడిట్ సపోర్ట్ అందిస్తున్నాం. బ్యాంకుల ద్వారా డ్వాక్రా మహిళలు రూ.43,219 కోట్ల రుణాలను పొందగలుగుతున్నారు. డ్వాక్రా ఉత్పత్తుల కోసం స్వయం బ్రాండ్ ఏర్పాటు చేశాం. పీపీపీ ద్వారా చాలా అభివృద్ధి జరుగుతుంది.. ప్రజలకు చాలా మేలు జరిగింది. పీపీపీ ద్వారా జరిగిన అభివృద్ధిని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. మూలధన వ్యయానికి ఎక్కువగా ఖర్చు పెడుతున్నాం. 2019-24 మధ్యనున్న ప్రభుత్వంతో పోల్చుకుంటే.. ఒకటిన్నర రెట్లు ఎక్కువగా మూలధన వ్యయం కింద ఖర్చు పెడుతున్నాం. రాష్ట్రాన్ని విషవలయం నుంచి డెవలప్మెంట్ సైకిల్ వైపు తీసుకెళ్తున్నాం. దీని కోసం ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ పాలసీలు తెచ్చాం. గత రెండేళ్ల కాలంలో అమరావతి కోసం రూ.10 వేల కోట్లు, పోలవరానికి రూ.8,300 కోట్లు, పోర్టులకు రూ.5437 కోట్లు, జల్ జీవన్ మిషన్‌కు రూ.1,142 కోట్లు, ఎయిర్ పోర్టులకు రూ.2,302 కోట్లు, రోడ్ నెట్ వర్క్ కోసం రూ.3,439 కోట్లు ఖర్చు పెట్టాం. ఇవి కాకుండా జాతీయ రహదారుల కోసం ఇప్పటి వరకు రూ. 38,800 కోట్లు, రైల్వేల కోసం రూ.64,417 కోట్లను కేంద్రం రాష్ట్రంలో ఖర్చు పెట్టింది.

# ప్రభుత్వాలను ప్రశ్నించే హక్కు పాత్రికేయులదే

- జర్నలిస్టుల సహకారంతోనే ప్రగతి సాధన - గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు అండగా ఉంటాం - భీమవరంలో కదం తొక్కిన పాత్రికేయులు
- పలు మండలాల నుంచి భారీగా రాక - ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో వెస్ట్ గోదావరి జిల్లా మహాసభ నిర్వహణ









**భీమవరం, (రాజధాని వార్తలు):** దేశ వ్యాప్తంగా ప్రభుత్వాలు మారడం సర్వసాధారణమని..అయితే ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ వారిని ప్రశ్నించే హక్కు పాత్రికేయులదేనని రాజ్యసభ సభ్యులు సత్యనారాయణ అన్నారు. ఆదివారం భీమవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న సమావేశం మందిరంలో ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ భీమవరం జిల్లా మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభకు జిల్లా పరిధిలో ఉన్న అనేకమంది పాత్రికేయులు భారీగా తరలి వచ్చారు. పలు మండలాలకు చెందిన పాత్రికేయులు తరలి రావడంతో ప్రాంగణం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాలు పరంగా చూసుకోవాలని ఆ తర్వాత అందరూ కలిసి ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు.. గతంలో ఇదే తరహా పద్ధతిని పూర్వపు రాజకీయ నాయకులు అవలంబించేవారన్నారు. జర్నలిస్టుల న్యాయమైన సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. వాస్తవంగా ప్రభుత్వాలు తలుచుకుంటే జర్నలిస్టు సమస్యలు అత్యంత పెద్దవి కావన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ జర్నలిజంలో శరవేగంగా మార్పులు చోటు చేసుకుంటున్నారు.. కాబట్టి జర్నలిస్టులంతా విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు.. సమాచార హక్కు చట్టం ఒకరకంగా చెబుతుంటే తాజాగా ఐటీ చట్టం త్వరలో ఉందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన పెంచుకొని కథనాలు రాసినప్పుడు ఎటువంటి ఇబ్బందులు ఎదురు కావన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న కొన్ని సమస్యలు పరిష్కారానికి జిల్లా, రాష్ట్ర కార్యవర్గం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఫెడరేషన్ అభ్యర్థన మేరకు ఇప్పటికే కొన్ని సమస్యలను ప్రభుత్వం పరిష్కరించిందన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, పెన్షన్ సదుపాయం వంటి వాటి కోసం జిల్లా, రాష్ట్ర కార్యవర్గం నిరంతరం ప్రయత్నం చేస్తూనే ఉంటుందన్నారు.

ఈ మహా సభలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ వెస్ట్ గోదావరి జిల్లా నూతన కార్యవర్గ సభ్యుల ను ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా గుండా రామకృష్ణను, ఇంకా ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు. అలాగే ఏపీ మీడియం స్మాల్ దినపత్రికలు పీరియాడికల్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ తరపున సత్తిబాబు, గోపిను వెస్ట్ గోదావరి జిల్లా కన్వీనర్లుగా రాష్ట్ర అధ్యక్షులు పి హుస్సేన్ ఖాన్ ప్రకటించారు. ఇప్పటికే అసోసియేషన్ తరపున ప్రధాన సమస్యలను రాష్ట్ర సమాచార డైరెక్టర్‌కు అందచేశామని, మధ్యతరహా, చిన్న దినపత్రికలు పీరియాడికల్స్ జర్నలిస్టులను సమస్యలను వివిధ జిల్లాలలోని స్థానిక సమాచార శాఖ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వివరించి, పరిష్కరించే ప్రయత్నం చేయా లని హుస్సేన్ ఖాన్ వివిధ పత్రికలలో పనిచేసే జర్నలిస్టులను అలాగే పత్రిక యాజమాన్యాలను కోరారు. ఈ మహాసభలో స్థానిక శాసన సభ్యులు పి అంజిబాబు, రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ, ఏపిడబ్ల్యూజెఎఫ్ సెక్రటరీలు శ్రీనుబాబు, శంకర్ రావు, ఏలూరు జిల్లా అధ్యక్షులు జబీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సీతారాం, సిపిఎం కార్యదర్శి గోపాలన్, సీనియర్ పాత్రికేయులు కొండబాబు, శివ ప్రసాద్ ఇంకా స్టేట్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు దయానంద్, ఏపీ మీడియం స్మాల్ దినపత్రికలు పీరియాడికల్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు పి హుస్సేన్ ఖాన్ ఇంకా అనేక మంది రిపోర్టర్లు, పత్రికల యజమానులు, స్థానిక ఛానల్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలను ప్రశ్నించే హక్కు పాత్రికేయులదే

**- జర్నలిస్టుల సహకారంతోనే ప్రగతి సాధన - గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు అండగా ఉంటాం - నర్సీపట్నంలో కదం తొక్కిన పాత్రికేయులు - పలు మండలాల నుంచి భారీగా రాక - ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా మహాసభ నిర్వహణ**









**నర్సీపట్నం, (రాజధాని వార్తలు):** దేశవ్యాప్తంగా ప్రభుత్వాలు మారడం సర్వసాధారణమని.. అయితే ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న వారిని ప్రశ్నించే హక్కు పాత్రికేయులదేనని శాసన మండలి మాజీ సభ్యులు సూర్యనారాయణ రాజు అన్నారు. ఆదివారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఉన్న సమావేశం మందిరంలో ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ అనకాపల్లి జిల్లా మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభకు జిల్లా పరిధిలో ఉన్న అనేకమంది పాత్రికేయులు భారీగా తరలి వచ్చారు. పలు మండలాలకు చెందిన పాత్రికేయులు తరలి రావడంతో ప్రాంగణం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సూర్యనారాయణరాజు మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాలు పరంగా చూసుకోవాలని ఆ తర్వాత అందరూ కలిసి ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు.. గతంలో ఇదే తరహా పద్ధతిని పూర్వపు రాజకీయ నాయకులు అవలంబించేవారన్నారు. జర్నలిస్టుల న్యాయమైన సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. వాస్తవంగా ప్రభుత్వాలు తలుచుకుంటే జర్నలిస్టు సమస్యలు అత్యంత పెద్దవి కావన్నారు. గౌరవ అతిథిగా హాజరైన నర్సీపట్నం ఏరియా డిఎస్పి పోతిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ పోలీసులు విధి నిర్వహణలో జర్నలిస్టులు సహకారం మరువలేనిదన్నారు. పాత్రికేయుల సహకారంతో ఇటీవల కొన్ని కేసుల్లో పురోగతి సాధించమని అలాగే నేరాల నియంత్రణకు వారిచ్చే సలహాలు చాలావరకు దోహదం చేస్తున్నట్లు చెప్పారు. మూడు దశాబ్దాలకు పైగా తాను పోలీస్ అధికారిగా విధులు నిర్వహించానని అయితే ఇప్పటివరకు అన్ని ప్రాంతాల్లో కూడా పాత్రికేయులతో మంచి సంబంధాలు కలిగి ఉన్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు మాట్లాడుతూ జర్నలిజంలో శరవేగంగా మార్పులు చోటు చేసుకుంటున్నారు. కాబట్టి జర్నలిస్టులంతా విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. సమాచార హక్కు చట్టం ఒకరకంగా చెబుతుంటే తాజాగా ఐటీ చట్టం త్వరలో ఉందన్నారు కాబట్టి ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన పెంచుకొని కథనాలు రాసినప్పుడు ఎటువంటి ఇబ్బందులు ఎదురు కావన్నారు.. అలాగే పెండింగ్‌లో ఉన్న కొన్ని సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర కార్యవర్గం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఫెడరేషన్ అభ్యర్థన మేరకు ఇప్పటికే కొన్ని సమస్యలను ప్రభుత్వం పరిష్కరించిందన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు.. పెన్షన్ సదుపాయం వంటి వాటికోసం రాష్ట్ర కార్యవర్గం నిరంతరం ప్రయత్నం చేస్తూనే ఉంటుందన్నారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి ఏపీ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టులకు నిరంతరం అండగా ఉంటామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు జర్నలిస్టుల సమస్యలను సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనకాపల్లి జిల్లాలో ఉన్న జర్నలిస్టులకు స్థానిక ప్రజాప్రతినిధులు సహకారంతో ఇళ్ల స్థలాలు ఇతర సదుపాయాలు కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఐక్యంగా ఉండి జర్నలిస్టుల పురోగతికి కృషి చేయాలన్నారు. నర్సీపట్నం పట్టణ సిఐ గఫూర్ మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజ ప్రగతి సాధకులు అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బి వెంకటేష్, కార్యదర్శి ఖాదర్‌లు జిల్లా పరిధిలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. అలాగే గత ఏడాదిలో తాము సాధించిన పురోగతిని పాత్రికేయులకు తెలియజేశారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.నారాయణ, జి శ్రీనివాసరావు ఏపీ బ్రాడ్ కాస్ట్ అనకాపల్లి, విశాఖ జిల్లాల అధ్యక్షులు భాష, ఈశ్వరరావు, కార్యదర్శి కింతాడ మదన్, నర్సీపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ప్రసాద్, కార్యదర్శి రాజు స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్, కార్యదర్శి శ్రీనివాస్, కార్యవర్గ ప్రతినిధులు హరి బొబ్బర ప్రసాద్, ఫెడరేషన్ ఉపాధ్యక్షులు నగేష్ బాబు, అనకాపల్లి, జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు అండగా ఉంటాం

**- భీమవరంలో కదం తొక్కిన పాత్రికేయులు - ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో వెస్ట్ గోదావరి జిల్లా మహాసభ నిర్వహణ**





**భీమవరం, (రాజధాని వార్తలు):** దేశవ్యాప్తంగా ప్రభుత్వాలు మారడం సర్వసాధారణమని.. అయితే ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ వారిని ప్రశ్నించే హక్కు పాత్రికేయులదేనని రాజ్యసభ సభ్యులు సత్యనారాయణ అన్నారు.. ఆదివారం భీమవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న సమావేశం మందిరంలో ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ భీమవరం జిల్లా మహాసభ ఘనంగా నిర్వహించారు.. ఈ మహాసభకు జిల్లా పరిధిలో ఉన్న అనేకమంది పాత్రికేయులు భారీగా తరలివచ్చారు.. పలు మండలాలకు చెందిన పాత్రికేయులు తరలి రావడంతో ప్రాంగణం సందడిగా మారింది..ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాలు పరంగా చూసుకోవాలని ఆ తర్వాత అందరూ కలిసి ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు.. గతంలో ఇదే తరహా పద్ధతిని పూర్వపు రాజకీయ నాయకులు అవలంబించేవారన్నారు.. జర్నలిస్టుల న్యాయమైన సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు.. వాస్తవంగా ప్రభుత్వాలు తలుచుకుంటే జర్నలిస్టు సమస్యలు అత్యంత పెద్దవి కావన్నారు..ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ జర్నలిజం లో శరవేగంగా మార్పులు చోటు చేసుకుంటున్నారు.. కాబట్టి జర్నలిస్టులంతా విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు.. సమాచార హక్కు చట్టం ఒకరకంగా చెబుతుంటే తాజాగా ఐటీ చట్టం త్వరలో ఉందన్నారు కాబట్టి ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన పెంచుకొని కథనాలు రాసినప్పుడు ఎటువంటి ఇబ్బందులు ఎదురు కావన్నారు.. అలాగే పెండింగ్‌లో ఉన్న కొన్ని సమస్యలు పరిష్కారానికి జిల్లా, రాష్ట్ర కార్యవర్గం నిరంతరం కృషి చేస్తుం దన్నారు. ఫెడరేషన్ అభ్యర్థన మేరకు ఇప్పటికే కొన్ని సమస్యలను ప్రభుత్వం పరిష్కరించిందన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు.. పెన్షన్ సదుపాయం వంటి వాటికోసం జిల్లా, రాష్ట్ర కార్యవర్గం నిరంతరం ప్రయత్నం చేస్తూనే ఉంటుందన్నారు. ఈ మహాసభలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ వెస్ట్ గోదావరి జిల్లా నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా గుండా రామకృష్ణను, ఇంకా ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు. అలాగే ఏపీ మీడియం స్మాల్ దినపత్రికలు పీరియాడికల్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ తరపున సత్తిబాబు , గోపిను వెస్ట్ గోదావరి జిల్లా కన్వీనర్లుగా రాష్ట్ర అధ్యక్షులు పి హుస్సేన్ ఖాన్ ప్రకటించారు. ఇప్పటికే అసోసియేషన్ తరపున ప్రధాన సమస్యలను రాష్ట్ర సమాచార డైరెక్టర్‌కు అందచేశామని, మధ్యతరహా, చిన్న దినపత్రికలు పీరియాడికల్స్ జర్నలిస్టులను సమస్యలను వివిధ జిల్లాలలోని స్థానిక సమాచార శాఖ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వివరించి, పరిష్కరించే ప్రయత్నం చేయాలని హుస్సేన్ ఖాన్ వివిధ పత్రికలలో పనిచేసే జర్నలిస్టులను అలాగే పత్రిక యాజమాన్యాలను కోరారు. ఈ మహాసభలో స్థానిక శాసన సభ్యులు పి అంజిబాబు, రాజ్య సభ సభ్యులు పాక సత్యనారాయణ, ఏపి డబ్ల్యూజెఎఫ్ సెక్రటరీలు శ్రీనుబాబు, శంకర్ రావు, ఏలూరు జిల్లా అధ్యక్షులు జబీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సీతారాం, సిపిఎం కార్యదర్శి గోపాలన్, సీనియర్ పాత్రికేయులు కొండబాబు, శివ ప్రసాద్ ఇంకా స్టేట్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు దయానంద్, ఏపీ మీడియం స్మాల్ దినపత్రికలు పీరియాడికల్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు పి హుస్సేన్ ఖాన్ ఇంకా అనేక మంది రిపోర్టర్లు, పత్రికల యజమానులు, స్థానిక ఛానల్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలను ప్రశ్నించే హక్కు పాత్రికేయులదే

**- జర్నలిస్టుల సహకారంతోనే ప్రగతి సాధన - గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు అండగా ఉంటాం - నర్సీపట్నంలో కదం తొక్కిన పాత్రికేయులు - పలు మండలాల నుంచి భారీగా రాక - ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా మహాసభ నిర్వహణ**





**నర్సీపట్నం, (రాజధాని వార్తలు):** దేశవ్యాప్తంగా ప్రభుత్వాలు మారడం సర్వసాధారణమని.. అయితే ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న వారిని ప్రశ్నించే హక్కు పాత్రికేయులదేనని శాసనమండలి మాజీ సభ్యులు సూర్యనారాయణ రాజు అన్నారు.. ఆదివారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఉన్న సమావేశం మందిరంలో ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ అనకాపల్లి జిల్లా మహాసభ ఘనంగా నిర్వహించారు.. ఈ మహాసభకు జిల్లా పరిధిలో ఉన్న అనేకమంది పాత్రికేయులు భారీగా తరలివచ్చారు.. పలు మండలాలకు చెందిన పాత్రికేయులు తరలి రావడంతో ప్రాంగణం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సూర్య నారాయణరాజు మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాలు పరంగా చూసుకోవాలని ఆ తర్వాత అందరూ కలిసి ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు.. గతంలో ఇదే తరహా పద్ధతిని పూర్వపు రాజకీయ నాయకులు అవలంబించేవారన్నారు.. జర్నలిస్టుల న్యాయమైన సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు.. వాస్తవంగా ప్రభుత్వాలు తలుచుకుంటే జర్నలిస్టు సమస్యలు అత్యంత పెద్దవి కావన్నారు.. గౌరవ అతిథిగా హాజరైన నర్సీపట్నం ఏరియా డిఎస్పి పోతిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ పోలీసులు విధి నిర్వహణలో జర్నలిస్టులు సహకారం మరువలేనిదన్నారు.. పాత్రికేయుల సహకారంతో ఇటీవల కొన్ని కేసుల్లో పురోగతి సాధించమని అలాగే నేరాల నియంత్రణకు వారిచ్చే సలహాలు చాలావరకు దోహదం చేస్తున్నట్లు చెప్పారు. మూడు దశాబ్దాలకు పైగా తాను పోలీస్ అధికారిగా విధులు నిర్వహించానని అయితే ఇప్పటివరకు అన్ని ప్రాంతాల్లో కూడా పాత్రికేయులతో మంచి సంబంధాలు కలిగి ఉన్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు మాట్లాడుతూ జర్నలిజంలో శరవేగంగా మార్పులు చోటు చేసుకుంటున్నారు.. కాబట్టి జర్నలిస్టులంతా విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు.. సమాచార హక్కు చట్టం ఒకరకంగా చెబుతుంటే తాజాగా ఐటీ చట్టం త్వరలో ఉందన్నారు కాబట్టి ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన పెంచుకొని కథనాలు రాసినప్పుడు ఎటువంటి ఇబ్బందులు ఎదురు కావన్నారు.. అలాగే పెండింగ్ లో ఉన్న కొన్ని సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర కార్యవర్గం నిరంతరం కృషి చేస్తుందన్నారు..ఫెడరేషన్ అభ్యర్థన మేరకు ఇప్పటికే కొన్ని సమస్యలను ప్రభుత్వం పరిష్కరించిందన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు.. పెన్షన్ సదుపాయం వంటి వాటికోసం రాష్ట్ర కార్యవర్గం నిరంతరం ప్రయత్నం చేస్తూనే ఉంటుందన్నారు.. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి..ఏపీ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టులకు నిరంతరం అండగా ఉంటామన్నారు.. ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు జర్నలిస్టుల సమస్యలను సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.. అనకాపల్లి జిల్లాలో ఉన్న జర్నలిస్టులకు స్థానిక ప్రజాప్రతినిధులు సహకారంతో ఇళ్ల స్థలాలు ఇతర సదుపాయాలు కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు.. ఐక్యంగా ఉండి జర్నలిస్టుల పురోగతికి కృషి చేయాలన్నారు.. నర్సీపట్నం పట్టణ సిఐ గఫూర్ మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజ ప్రగతి సాధకులు అన్నారు.

రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బి వెంకటేష్.. కార్యదర్శి ఖాదర్‌లు జిల్లా పరిధిలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు.. అలాగే గత ఏడాదిలో తాము సాధించిన పురోగతిని పాత్రికేయులకు తెలియజేశారు.. ఈ సమావేశంలో ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి నారాయణ.. జి శ్రీనివాసరావు ఏపీ బ్రాడ్ కాస్ట్ అనకాపల్లి.. విశాఖ జిల్లాల అధ్యక్షులు భాష.. ఈశ్వరరావు కార్యదర్శి కింతాడ మదన్.. నర్సీపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ప్రసాద్.. కార్యదర్శి రాజు స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్.. కార్యదర్శి శ్రీనివాస్.. కార్యవర్గ ప్రతినిధులు హరి బొబ్బర ప్రసాద్.. ఫెడరేషన్ ఉపాధ్యక్షులు నగేష్ బాబు. అనకాపల్లి. జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొన్నారు.

# 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం నాసిరకం పనులపై ఉభయ సభల్లో చర్చ చేపట్టాలి

**- సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ బాలకోటయ్య విజ్ఞప్తి**



**విజయవాడ, (రాజధాని వార్తలు):** గత ప్రభుత్వం విజయవాడలో ఏర్పాటు చేసిన 125 అడుగుల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నాసిరకం పనులపై అసెంబ్లీ, శాసనమండలిలో ప్రత్యేక చర్చను చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన బోర్డు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రెండేళ్ళలోనే విగ్రహం రంగులు పూర్తిగా వెలిసిపోయాయని చెప్పారు. ఇటీవల తాను విగ్రహం వద్దకు వెళ్ళి పరిస్థితులను స్వయంగా చూశానని, మళ్ళీ రంగులు వేయటానికి కోట్లు ఖర్చు అవసరం ఉంటుందని చెప్పారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమరావతిలో అంబేద్కర్ స్మృతి వనానికి ఇచ్చిన 30 ఎకరాల భూమిని రద్దు చేసి, అక్కడ ఏర్పాటు చేస్తున్న మూడు అంబేద్కర్ విగ్రహాలను దొంగలపాలు చేశారని ఆరోపించారు. దీనికి బదులుగా దళితుల ఓట్లు కొల్లగొట్టేందుకు ఖరీదైన విజయవాడ నగర ప్రజలందరికీ ఉపయోగంలో ఉన్న దాదాపు రెండు వేల కోట్ల రూపాయల స్థలంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి, తన పేరును తాటికాయంత అక్షరాలతో పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. దాదాపు రూ. 400 కోట్లు ఖర్చు పెట్టి, విగ్రహాన్ని నాసిరకంగా పనులు చేశారని, దీనిపై లోతైన చర్చ చేసి నిజా నిజాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. దళిత ఎమ్మెల్యేలు ఈ అంశాన్ని సభ దృష్టికి తీసుకెళ్లాలని బాలకోటయ్య అభిప్రాయపడ్డారు.

# స్త్రీ శక్తి పథకానికి ఏడాది.. మహిళలతో కలిసి బస్సులో ఎమ్మెల్యే పాశం ప్రయాణం

**గూడూరు, (రాజధాని వార్తలు):** స్త్రీ శక్తి పథకం ప్రారంభమై ఏడాది పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ గూడూరు ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా మహిళలతో మాట్లాడి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరగలేదని, కూటమి ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శీలం కిరణ్ కుమార్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి, ఏపీ లైవ్ స్టాక్ ఏజెన్సీ డైరెక్టర్ గుండాల లీలావతి, జిల్లా కోశాధికారి గుండాల భారతి, కల్పన,జిల్లా అధికార ప్రతినిధి అబ్దుల్ రహీం, నాయకులు, చంద్రమౌళి, వై.శ్రీనివాసులు రెడ్డి,



తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం ప్రైవేట్ అసోసియేషన్లకు అమరావతిలో భూమి కేటాయింపునకు అనుమతి లేదు

## - అసెంబ్లీలో స్పష్టత ఇచ్చిన మంత్రి నారాయణ
## - ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు ప్రశ్నకు సమాధానం



**అమరావతి, (రాజధాని వార్తలు):** అమరావతిలో అమలులో ఉన్న భూకేటాయింపు నిబంధనల ప్రకారం ప్రైవేట్ అసోసియేషన్లకు భూములు కేటాయించే అవకాశం లేదని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్‌కు అమరావతిలో భూమి కేటాయింపు అంశంపై ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు అడిగిన ప్రశ్నకు అసెంబ్లీలో మంత్రి సమాధానం ఇచ్చారు. బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ తమ స్టేట్ ఆఫీస్, కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం కోసం అమరావతిలో ఐదు ఎకరాల భూమిని కోరుతూ సీఆర్డీఏకు దరఖాస్తు చేసిందని మంత్రి తెలిపారు. అయితే అమరావతిలో భూముల కేటాయింపునకు సంబంధించి అమలులో ఉన్న నిబంధనల ప్రకారం ఆ భూమిని కేటాయించే అవకాశం లేకపోవడంతో అసోసియేషన్‌కు భూమి కేటాయించలేదని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు 2024 నవంబర్ 25న ఇచ్చిన ఆదేశాల ఆధారంగా అమరావతిలో భూముల కేటాయింపునకు సంబంధించిన రూల్స్, రెగ్యులేషన్స్ రూపొందించినట్లు మంత్రి నారాయణ తెలిపారు. భూముల కేటాయింపునకు సంబంధించి ఆరు రకాల మోడల్స్‌తో రూల్స్, ఐదు రకాల మోడల్స్‌తో రెగ్యులేషన్స్ రూపొందించామని వివరించారు. ఈ రూల్స్, రెగ్యులేషన్స్ ఆధారంగానే అమరావతిలో భూముల కేటాయింపు జరుగుతోందన్నారు. 2017 జూన్ 15న జారీ చేసిన జీవో నంబర్ 228లోని అమరావతి భూకేటాయింపు నియమావళి రూల్ 5 ప్రకారం బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్‌కు భూమి కేటాయించే అవకాశం లేదని మంత్రి స్పష్టం చేశారు. అదే విధంగా 2017 జూన్ 15న జారీ చేసిన జీవో నంబర్ 229లోని అమరావతి భూకేటాయింపు నిబంధనావళి క్లాజ్ 6.5 ప్రకారం కూడా భూమి కేటాయింపు సాధ్యం కాదని తెలిపారు. ఆయా నిబంధనల ప్రకారం నామినేషన్ లేదా దరఖాస్తు ప్రాతిపదికన ప్రైవేట్ అసోసియేషన్లకు అమరావతిలో భూమి కేటాయించేందుకు అనుమతి లేదని మంత్రి పేర్కొన్నారు. అందువల్ల నిబంధనలకు అనుగుణంగానే బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్‌కు భూమి కేటాయించలేదని స్పష్టం చేశారు.

**కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులపై మంత్రి**

గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకల కారణంగా కాంట్రాక్టర్లకు దాదాపు రూ.3 వేల కోట్ల మేర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి నారాయణ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే సమయానికి ఈ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితిని పరిశీలించిన అనంతరం ఫైనాన్స్ శాఖ ఇప్పటికే మెజారిటీ పెండింగ్ బిల్లులను చెల్లించిందని మంత్రి తెలిపారు. మిగిలిన పెండింగ్ బిల్లులను కూడా వీలైనంత త్వరగా చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. మిగిలిన బిల్లుల విషయంలో ఫైనాన్షియల్ ఫీజిబిలిటీని పరిశీలించిన అనంతరం వాటిని కూడా చెల్లించే చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ అసెంబ్లీలో స్పష్టం చేశారు.

# జర్నలిస్టుల చట్టాల సవరణకు దేశవ్యాప్త పోరాటం

**- సమాచారం సేకరణకు ఇబ్బంది లేకుండా చూడాలి - పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు, పెన్షన్ సాధిస్తాం : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు**






**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో జర్నలిస్టులు స్వేచ్ఛగా పూర్తి స్థాయిలో సమాచారం సేకరించుకొని వార్తలు రాసుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెసులుబాటు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు పేర్కొన్నారు. ఇందుకోసం కేంద్రం తీసుకు వచ్చిన ఐటీ చట్టంలో జర్నలిస్టులకు ఇబ్బందులు లేకుండా సవరణలు చేయాలని అప్పటివరకు దేశవ్యాప్తంగా రాజీలేని పోరాటం సాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం డాబా గార్డెన్స్ వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ప్రెస్ క్లబ్‌లో ప్రస్తుతం దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పెను సవాళ్లు అనే అంశంపై ఆంజనేయులు ప్రత్యేక ప్రసంగం చేశారు. గతంలో కేంద్రం తీసుకు వచ్చిన సమాచార హక్కు చట్టం ప్రకారం ఎవరైనా ఎప్పుడైనా ఎటువంటి గోప్యత లేకుండా అవసరమైన సమాచారం తీసుకోవచ్చునని చెబుతుందన్నారు. ఇక 2023లో కేంద్రం తీసుకు వచ్చిన ఐటీ చట్టం ప్రకారం సమాచారం సేకరణ విషయంలో అనేక నిబంధనలు ప్రస్ఫుటం చేస్తుందన్నారు. సమాచారం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని గోప్యత పాటించాలని ఎలా పడితే అలా సమాచారం ఇవ్వడం కుదరదని కొన్ని అంశాలు చెబుతున్నాయన్నారు. కాబట్టి దీనివల్ల నిజాయితీగా వార్తలు రాసే జర్నలిస్టులు కొన్ని సందర్భాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కొన్ని ప్రాంతాల్లో జర్నలిస్టులు సేకరించిన సమాచారంకు సోర్స్ కోరుతూ అధికారులు పోలీసులు..నోటీసులు ఇస్తున్నారన్నారు.. కావున కేంద్రం ఈ విషయంలో జోక్యం చేసుకొని పాత్రికేయులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమాచార సేకరణ కోసం అవసరమైన ఐటి చట్టంలో సవరణలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు.. పెన్షన్ సదుపాయం డిమాండ్లు సాధించి తీరుతామన్నారు..సభకు అధ్యక్షత వహించిన జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి (ఎన్ఏజే) ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం సాగించి తప్పకుండా సాధిస్తామన్నారు.. అలాగే జర్నలిస్టుల హక్కుల సాధనకు తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు.. ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి కొన్ని సమస్యలు పరిష్కరించగలిగామన్నారు.. ఈసందర్భంగా వీరు స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ లోగో ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్షులు పి నారాయణ, కార్యదర్శి జి శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు బి.శివప్రసాద్, బ్రాడ్ కాస్ట్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి కింతాడ మదన్, మల్ల దేవ త్రినాథ్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్, కార్యదర్శి శ్రీనివాస్, కె ఎస్ శర్మ, హరి, బొబ్బర ప్రసాద్, రాజశేఖర్, చక్రి, కోస్తా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# "విచ్చలవిడిగా సోమిరెడ్డి ముఠా గ్రావెల్ దోపిడీ"




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, సర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలం గ్రామ పంచాయ తీలో రేయంబవళ్ళు పదుల సంఖ్యలో ట్రాక్టర్లు పెట్టి అక్రమంగా గ్రావెల్ తవ్వి, తరలిస్తున్న సోమిరెడ్డి ముఠా! తవ్విన గ్రావెల్‌ను, ట్రాక్టర్‌కు వెయ్యి రూపాయల చొప్పున అక్రమంగా గ్రావెల్ అమ్ముకుంటున్న సోమిరెడ్డి ముఠా. సోమిరెడ్డి ముఠా అక్రమ గ్రావెల్ తవ్వకాలపై కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం. రెవెన్యూ అధికారులను, పోలీసులను బెదిరించి మరీ ఐదు రోజులుగా రాత్రి, పగలు తేడా లేకుండా గ్రావెల్ దందా చేస్తున్న సోమిరెడ్డి ముఠా. పతివ్రత లాగా మాట్లాడుతున్న సోమిరెడ్డి మాటలు విని, సర్వేపల్లి ప్రజలు పతివ్రత అంటే సోమిరెడ్డి లాగా ఉండాలంటూ హేళన చేస్తున్నారు. సోమిరెడ్డి మాత్రం నవ్విపోదురు గాక, నాకేంటి సిగ్గు అంటూ, సోమిరెడ్డి ముఠా తెచ్చి ఇచ్చే నోట్ల కట్టలను లెక్కపెట్టుకుని దాచుకుంటున్నాడు. సోమిరెడ్డి హయాంలో గ్రావెల్ దోపిడీ కారణంగా వెంకటాచలం పంచాయతీలో ఎక్కడ చుసిన గ్రావెల్ గుంతలే దర్శనమిస్తున్నాయి.

గ్రామాలలో గ్రావెల్ దోపిడీతో ఏర్పడిన లోతైన గ్రావెల్ గుంతలలో పసిబిడ్డలు, పశువులు, పడి ప్రాణాలు కోల్పోతున్నా, సోమిరెడ్డి అక్రమ సంపాదనే ధ్యేయంగా పనిచేయడం తప్ప, కనికరం కలగడం లేదు. జిల్లా కలెక్టర్, ఎస్పీ జోక్యం చేసుకొని తక్షణమే వెంకటాచలం గ్రామపంచాయతీలో ఐదు రోజులుగా జరుగుతున్న అక్రమ గ్రావెల్ తవ్వకాలను ఆపివేయాలని, బాధ్యులైన సోమిరెడ్డి ముఠాపై రెవెన్యూ, పోలీస్ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని సర్వేపల్లి ప్రజలు వేడుకుంటున్నారు.

# పచ్చదనానికి ఎం.ఎస్ అగర్వాల్ ముందడుగు



**పెళ్లకూరు, (రాజధాని వార్తలు):** పర్యావరణ పరిరక్షణ పచ్చదనానికి మండలంలోని పెన్నేపల్లి గ్రామంలో ఉన్న ఎం.ఎస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమ యాజమాన్యం ముందడుగు వేస్తుంది. శుక్రవారం పరిశ్రమ ప్రాంగణంలో అధికారులు, ఉద్యోగులు కలిసి వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పరిశ్రమ యాజమాన్యం మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. పరిశ్రమ చుట్టుపక్కల ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ కార్య క్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఫల, నీడనిచ్చే, ఔషధ మొక్కలను నాటారు. ప్రతి ఉద్యోగి కనీసం ఒక మొక్కను సంరక్షించాలని యాజమాన్యం పిలుపునిచ్చింది. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. పరిశ్రమ వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. సామాజిక బాధ్యతలో భాగంగా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్ర మాలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ రిలేషన్ మేనేజర్ వెంకట్, జియం సుధీర్ పరిశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో ఎన్ పీటీఈఎల్ నిర్వహించిన క్వాంటం కంప్యూటింగ్ కోర్సులో ఏపీ విద్యార్థుల ప్రతిభ

**అమరావతి, (రాజధాని వార్తలు):** సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన క్వాంటం కంప్యూటింగ్ కోర్సులో ప్రతిభ కనపరిచిన విద్యార్థులు. క్వాంటం కంప్యూటింగ్‌లో నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ టెక్నాలజీ ఎన్హాన్సుడ్ లెర్నింగ్ నిర్వహించిన పరీక్షలో గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించిన ఏపీ విద్యార్థులు. ఐఐటీ, ఐఐఎస్సీలు సంయుక్తంగా చేపట్టిన ఎన్ పీటీఈఎల్ ద్వారా క్వాంటం అల్గారిథమ్స్ అండ్ క్విస్కిట్‌లో ఏపీకి చెందిన విద్యార్థుల నైపుణ్యం. ఐఐటీ మద్రాస్, ఐబీఎం సంస్థల నిపుణుల సారధ్యంలో 4 వారాల కోర్సులో అత్యుత్తమ ప్రతిభ చూపిన ఏపీ విద్యార్థులు దేశవ్యాప్తంగా దరఖాస్తు చేసి గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించిన వారిలో ఒక్క ఏపీ నుంచే 50 శాతం మంది. ఎన్పీటీఈఎల్ కోర్సుకు ఒక్క ఏపీ నుంచే 1,04,220 దరఖాస్తులు, దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి 1,04,565 దరఖాస్తులు. ఏపీ నుంచి 19 వేల మంది పరీక్షకు హాజరైతే దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి 11 వేల మంది హాజరు. ఈ పరీక్షలో ఒక్క ఏపీ నుంచే 2839 మంది ఉత్తీర్ణత, దేశవ్యాప్తంగా ఇతర ప్రాంతాల నుంచి 2700 మంది ఉత్తీర్ణత. ఇందులో ఏపీ విద్యార్థులకే 4 గోల్డ్ మెడల్స్, 14, సిల్వర్ మెడల్స్, దేశంలోని ఇతర ప్రాంతాల వారికి 4 గోల్డ్, 16 సిల్వర్ మెడల్స్. 14 సిల్వర్ మెడల్స్‌లో అత్యధికంగా 7 మెడల్స్ సాధించిన ఆర్జీకేయూటీ నూజివీడు విద్యార్థులు. బీటెక్ విద్యార్థులు విశాఖకు చెందిన సీహెచ్ రామ సౌజన్య, విజయవాడకు చెందిన టి.సౌమ్యశ్రీ, పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన అనిల్ శ్రీనివాస్, రాజమహేంద్రవరానికి చెందిన యశ్వంత్‌లకు గోల్డ్ మెడల్స్. ఐఐటీ మద్రాస్, ఐబీఎం రీసెర్చ్ లు నిర్వహించిన క్వాంటం స్కిల్ కోర్సుకు ఏపీ నుంచి ఎక్కువ దరఖాస్తులు రావటంపై గతంలో ట్వీట్ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు. ఏపీలో 1 లక్ష మంది క్వాంటం నిపుణుల్ని తయారు చేయటమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు పేర్కొన్న సీఎం.

ఈ పరీక్షలో గోల్డ్, సిల్వర్ మెడల్స్ విజేతలను కలిసి అభినందించడానికి సిద్ధంగా ఉన్నానంటూ గతంలో ట్వీట్ చేసిన ముఖ్యమంత్రి. ఐబీఎం, మైక్రోసాఫ్ట్, ఇం టెల్, టీసీఎస్, ఇన్ఫోసిస్, గూగుల్‌లాంటి సంస్థల్లో ఉద్యోగ అవకా శాలు కల్పించేలా క్వాంటం కంప్యూటింగ్ కోర్స్. మెడల్స్ సాధిం చిన వారిలో ఇప్పటికే 6గురికి క్వాంటం కంప్యూటింగ్ సంస్థల్లో ఉద్యోగాలు. మేధా టవర్స్‌లోని క్వాంటం కంప్యూటింగ్ సంస్థలో ఉద్యోగాలు దక్కించుకున్న ముగ్గురు విద్యార్థులు.

# గ్రామాల్లో 'పల్లె నిద్ర' కార్యక్రమాలు – పోలీస్–ప్రజల విశ్వాసమే లక్ష్యం : జిల్లా ఎస్పీ డా.అజిత వేజెండ్ల

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** జిల్లా ఎస్పీ డా. అజిత వెజెండ్ల, ఐపిఎస్ ఆదేశాల మేరకు, శ్రీ నెల్లూరు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో 'పల్లె నిద్ర' కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు గ్రామాల్లో రాత్రి బస చేస్తూ ప్రజలతో నేరుగా సమావేశమై వారి సమస్యలను తెలుసుకొని, శాంతిభద్రతలు, నేరాల నివారణ, భద్రతా అవగాహనపై చర్చిస్తున్నారు. గ్రామస్తులకు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ అరెస్ట్, ఓటిపి మోసాలపై అవగాహన కల్పిస్తూ, అనుమానాస్పద కాల్స్ లేదా డబ్బు డిమాండ్లు వస్తే వెంటనే 112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అక్రమ కార్యకలాపాలు, మత్తు పదార్థాల విక్రయం, జూదం, గంజాయి వంటి చట్టవిరుద్ధ చర్యలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మహిళలు, బాలికల భద్రత, బాల్య వివాహాల నివారణ, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండటం, తల్లిదండ్రులు పిల్లల విద్యపై శ్రద్ధ వహించడం, సీసీ కెమెరాల ఏర్పాటు, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై కూడా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. అజిత వెజెండ్ల, ఐపిఎస్ మాట్లాడుతూ, "పోలీస్–ప్రజల మధ్య విశ్వాసాన్ని బలోపేతం చేసి, ప్రజల సహకారంతో సురక్షిత సమాజ నిర్మాణమే 'పల్లె నిద్ర' కార్యక్రమం లక్ష్యం" అని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సంబంధిత సబ్ డివిజన్ అధికారులు, సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



**అసెంబ్లీ భవనంలో బిఏసి హాల్లో సోమవారం కౌన్సిల్ బిఏసి సమావేశం కౌన్సిల్ చైర్మన్ కె.మోషేన్ రాజు అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్,శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్య దేవర తదితరులు పాల్గొన్నారు.**



**శాసనసభ ఆవరణలో శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన బీఏసీ సమావేశం. హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు నాదెండ్ల మనోహర్ పయ్యావుల కేశవ్ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్ రాజు.**

# సంపాదకీయం

## అర్థమవుతోందా ట్రంప్.. ఒడిస్సీ సందేశం!

ఎప్పుడూ కయ్యానికి కాలుదువ్వే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇటీవల ఓ చల్లటి కబురు చెప్పారు. ఇరాన్‌తో యుద్ధం త్వరలో ముగిసిపోతుందన్నదే ఆ చక్కటి మాట! అంతర్జాతీయ సమాజం కోరుకుంటున్నదే అది కదా! ఆ యుద్ధ పరిసమాప్తినే సమస్త దేశాలూ ఆకాంక్షిస్తున్నాయి. ప్రపంచ ప్రజలూ అందుకోసమే ప్రతీక్షిస్తున్నారు. కళారూపాలు ఆ ఆరాటాన్నే వ్యక్తం చేస్తున్నాయి, ప్రతిబింబిస్తున్నాయి. ఇదిగో, ఈ మధ్యే విడుదలై ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోన్న హాలీవుడ్ చిత్రం 'ఒడిస్సీ' కూడా మానవాళి అభిమతాన్ని చెప్పకనే చెప్పింది: యుద్ధం వద్దు, శాంతి ముఖ్యం. ఇంతకుముందు 'ఇంటర్ స్టెల్లార్', 'ఓపెన్ హైమర్' వంటి సినిమాలతో చలనచిత్ర జగత్తులో తనకంటూ ఒక విశిష్ట స్థానాన్ని సృష్టించుకున్న క్రిస్టోఫర్ నోలన్ ఈ 'ఒడిస్సీ' దర్శకుడు. మౌఖిక సంప్రదాయంలో ప్రజల నోళ్లలో నానుతున్న ఒక గ్రీక్ పుక్కిటపురాణాన్ని తన 'ఒడిస్సీ'కి కథగా నోలన్ ఎంచుకున్నాడు. అసలు నిజంగా ఉన్నాడో లేడో తెలియని ప్రాచీన గ్రీక్ వాగ్గేయకారుడు హోమర్ మూడువేల సంవత్సరాల క్రితం రాసినట్టు చెబుతున్న 'ఒడిస్సీ' అనే కావ్యం ఈ నాటి అత్యాధునిక డిజిటల్ ప్రపంచంలో ఐమాక్స్ ఫార్మాట్‌లో చలనచిత్రంగా ప్రపంచవ్యాప్తంగా సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇదొక కళాత్మక విచిత్రం. సౌందర్యాత్మక విచిత్రమది. నోలన్ 'ఒడిస్సీ'లో ఉర్రూతలూగించే దృశ్యాలు లేవు. భయంకరమైన యుద్ధాలు లేవు. సినిమా విజయానికి సాధారణంగా కావలసిన పటాటోపం కూడా ఏమీ లేదు! అయినప్పటికీ, లేదా అందువల్లే ఈ 'ఒడిస్సీ'కి ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. ఇందుకు ఒక కారణం అంతకుముందు తెలిసినా తెలియకపోయినా స్వభావరీత్యా కథ సార్వజనీనం కావడమే. ఆ కథ ప్రతి దేశ చరిత్రతోనూ ఎంతో కొంత ప్రాసంగికత కలిగి ఉండడం మరో కారణం. మరీ ముఖ్యంగా ఈ చిత్ర కథనంతో ప్రేక్షకులు ఏదో ఒక దశలో తమను తాము గుర్తించగలగడం! జీవితంలో చాలా సాధించేశాం అనుకున్న తర్వాత ఇంకా ఏముంది సాధించడానికి అన్న మీమాంస మొదలవుతుంది, లేదా జీవన పోరాటంలో మన చుట్టూ ఉన్న మనవాళ్లు చివరివరకూ ఉంటారని ఆశిస్తే వారంతా పరిస్థితుల ప్రాబల్యం వల్ల ఆకస్మికంగా మనకు దూరం కావచ్చు. విజయ తీరాలు దాటేసిన తర్వాత ఒంటరిగా మిగిలిపోవచ్చు, ఎటుపోవడానికీ పాలుపోని సమయంలో అనూహ్యంగా ఎవరో వచ్చి కాసింత బాసటగా నిలవచ్చు. జీవితంలో ఏదో సాధించడానికి ఎక్కడెక్కడికో ఒంటరి ప్రయాణం చేస్తుంటే ఇంటివాళ్ల పరిస్థితి జ్ఞప్తికి వచ్చి మానసికంగా అశాంతికి గురికావచ్చు; తీరా ఇంటికి వచ్చాక మనవాళ్లకు మనమే సుదూరతీరాల నుంచి వచ్చిన అపరిచితుల్లా కనిపించవచ్చు... ఈ దశలన్నిటినీ 'ఒడిస్సీ' చిత్రంలోని కథానాయకుడు ఒడిస్సియస్ అనుభవిస్తాడు. ఇటువంటి అనుభవాలు ఆధునిక జీవితంలో సైతం మనకూ ఎదురుకావచ్చు. అటువంటి స్థితిలోనే ప్రేక్షకులు ఒడిస్సియస్‌లో తమను తాము చూసుకుంటారు. ఆ పాత్రతో తాదాత్మ్యం చెందుతారు. హోమర్ 'ఒడిస్సీ' కథ దాదాపు అందరికీ తెలిసిందే. స్థూలంగా ఇథాకా రాజ్యానికి రాజు ఒడిస్సియస్. లాటరీ ద్వారా సైనికులను ఎంచుకుని యుద్ధానికి బయలుదేరుతాడు. శత్రు దుర్భేద్యమైన ట్రాయ్ (నేటి తుర్కియే దేశంలో ఉండేదని చరిత్రకారులు నిర్ధారించారు) నగరాన్ని జయించలేకపోతాడు. ట్రాయ్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఒక అద్భుతవ్యూహాన్ని ఒడిస్సియస్ రూపొందిస్తాడు. దాని ప్రకారం ఒక పెద్ద కొయ్య గుర్రాన్ని తయారు చేయించి తాను సహా ముఖ్యమైన సైనికులను అందులో దాక్కోపెడతాడు. ఇదో కుతంత్రం. సముద్రం ఒడ్డున సగం మట్టిలో కూరుకుపోయినట్టున్న ఆ కొయ్య గుర్రం గురించి ట్రాయ్ సైనికులు ఆరా తీస్తారు. పోతూ పోతూ ప్రత్యర్థులు దీన్ని బహుమతిగా ఇచ్చి వెళ్లారని తమ సైనికునితోనే ఒడిస్సియస్ చెప్పిస్తాడు. అప్పటికే శత్రువులు వెన్ను చూపారన్నట్టు ఒక కథ అల్లుతారు. శత్రువు ఇచ్చింది తీసుకోవాలా, వద్దా అన్న మీమాంస తర్వాత కొయ్య గుర్రాన్ని ట్రాయ్ నగరంలోకి తాళ్లతో గుంజుకుంటూ తీసుకువెళ్తారు. ఆ కాళరాత్రి... ట్రాయ్ సైనికులు నిద్రపోతున్న సమయంలో కొయ్య గుర్రంలో దాక్కున్న ఒడిస్సియస్ బయటకు వచ్చి, ట్రాయ్ కోట తలుపులు తీయించి, తనవారిని లోపలకు రప్పిస్తాడు. ట్రాయ్‌కు వ్యతిరేకంగా యుద్ధ భేరీ మోగిస్తాడు. ఆ అధర్మయుద్ధంలో విజయం సాధిస్తాడు. ఇదంతా పదేళ్లపాటు జరిగే ఒక కథ. ఆ తర్వాత జరిగేదే అసలు కథ. సమాజానికి, జీవితానికి, జీవికకూ ఒక నీతి ఉండాలి. అలాగే యుద్ధానికి కూడా ఒక నీతి ఉండాలి. ఈ నీతి అలిఖితం. కానీ ఒడిస్సియస్ ఇవేమీ పాటించలేదు. అధర్మ యుద్ధం చేసి, సహచరులను పోగొట్టుకుంటాడు. జీవితంలో పదేళ్లు కోల్పోతాడు. మనశ్శాంతి కరువవుతుంది. మిగిలిన కొద్దిపాటి సైనికులతో చివరికి ఇంటి ముఖం పడతాడు. మార్గమధ్యంలో ఆహారం కోసం ఆగినప్పుడు భారీ కాయం గల సముద్రుని కొడుకు ఏకాక్షి మగత నిద్రలో ఉండగా, అతని కన్ను పొడిపించి, అంధుణ్ణి చేస్తాడు. అది కూడా ముఖాముఖి పోరాటం కాదు. కుట్ర కార్యమది. పోతూ పోతూ ఒడిస్సియస్ అహంకారంతో కళ్లు మూసుకుపోయి, విజయగర్వంతో నేనెవరో తెలుసా, ఇథాకా రాజు ఒడిస్సియస్‌ని అని తన గుర్తింపు బయటపెడతాడు. కన్నుపోయిన సముద్రుని కుమారునికి ఈ మాత్రం సమాచారం చాలు, ప్రతీకారం తీర్చుకోవడానికి! తన కళ్లు పోగొట్టిన ఒడిస్సియస్ మీద పగ తీర్చుకోమని తండ్రి పొసైడన్‌ను అభ్యర్థిస్తాడు. పుట్టలో వేలు పెడితే చీమలు కుట్టవూ? మరి సముద్రుడు అంతటివాడికి ఆగ్రహం తెప్పిస్తే...?! సముద్రుడు ఆగ్రహోదగ్రుడు అవుతాడు. అతడి ఆగ్రహంతో కడలి కల్లోలమైపోతుంది. ఒడిస్సియస్‌తో పాటు ఉన్న సైనికులు శాపగ్రస్తులై తనువు చాలిస్తారు.

# గుర్రపు డెక్కను సంపదగా మలచాలి : కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్


## - గొర్రిపూడిలో డ్వాక్రా మహిళలకు ఉపాధి శిక్షణ






**కరప, (రాజధాని వార్తలు):** కాలువల్లో పెరిగి నీటి పారుదలకు ఆటంకంగా మారుతున్న గుర్రపు డెక్కను సంపదగా మలిచి, డ్వాక్రా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. కరప మండలం గొర్రిపూడి గ్రామ పంచాయతీ కార్యాలయంలో డీఆర్డీఏ-సెర్ప్ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు గుర్రపు డెక్కతో వివిధ కళాకృతులు, బొమ్మలు, అలంకరణ వస్తువుల తయారీపై నిర్వహిస్తున్న నెల రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ట్రైనీ కలెక్టర్ ప్రియతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఎండబెట్టిన గుర్రపు డెక్కతో తయారు చేసిన వివిధ ఉత్పత్తులను పరిశీలించి, వాటి తయారీ విధానం, శిక్షణ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గుర్రపు డెక్కను వినియోగించి వివిధ వస్తువులు, కళాకృతులు తయారు చేయడం ద్వారా మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా ప్రోత్సహిస్తున్నా మని తెలిపారు. గుర్రపు డెక్క సీజనల్‌గా మాత్రమే లభించే అవకాశం ఉన్నందున, మిగిలిన సమయంలోనూ ఉపాధి కొనసాగించేందుకు జ్యూట్ బ్యాగుల తయారీపై ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోందన్నారు. ముఖ్యమంత్రి ప్రారంభించిన 'స్వయం' బ్రాండ్ ద్వారా డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు మార్కెట్ కల్పించే చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పెళ్లిళ్లు, శుభకార్యాలకు ఉపయోగించే బ్యాగులు, హోమ్ డెకర్ వస్తువులకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు. ఆన్‌లైన్ మార్కెటింగ్‌పై దృష్టి సారించి అమెజాన్ వంటి వేదికల ద్వారా దేశవ్యాప్తంగా ఉత్పత్తులను విక్రయించే అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 40 మంది డ్వాక్రా మహిళలకు నెల రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ శిక్షణకు డీఆర్డీఏ, యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలోని రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (ఆర్‌సెటి) ద్వారా సహకారం అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మహిళలు ముందడుగు వేస్తే ప్రభుత్వ యంత్రాంగం వారికి అండగా ఉంటుందన్నారు. బ్యాగుల తయారీకి అవసరమైన ఫోల్డింగ్, ప్రెస్సింగ్ తదితర యంత్రాలను సబ్సిడీపై అందించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ జి.శ్రీనివాసరావు, డీపీఎం టీ.బాబురావు, తహసీల్దార్ ఆకుల లక్ష్మి సరస్వతి, ఎంపీడీవో జటావల్లభల శ్రీనివాసు, ఏపీఎంలు ఎన్. సత్యనారాయణ, టీ.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**గూడూరు, (రాజధాని వార్తలు):** దేశ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ గూడూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి తీగల చంద్రశేఖర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల పునాదులపై నిర్మితమైన స్వతంత్ర ప్రజాస్వామ్య దేశం భారతదేశమని అన్నారు. దేశ సమగ్రత, సార్వభౌమత్వానికి భంగం కలగకుండా కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉండటం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. దేశ ఐక్యత, శాంతి, సౌభాగ్యాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ పాలనలో దేశంలో, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. జనసేన నాయకుడు మోహన్ మాట్లాడుతూ మువ్వన్నెల జాతీయ జెండా సగర్వంగా రెపరెపలాడుతుందంటే అది ఎందరో త్యాగధనుల ఆత్మార్పణల ఫలితమేనన్నారు. దేశ సమైక్యత, సమగ్రతను కాపాడుకుంటూ 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే నంబర్‌వన్ స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు విజయ్, వంశీకృష్ణ, సుభాన్, నవీన్, వినోద్, సాయి, సుమన్, శ్రీను, చెంచు కృష్ణ, జనసైనికులు, వీర మహిళ ఆయేషా తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**రేణిగుంట, (రాజధాని వార్తలు):** రేణిగుంట పట్టణం నందు ఆగస్టు 15 దేశభక్తి, జాతీయ సమైక్యత, స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటుతూ పట్టణంలోని రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది సమక్షంలో నిర్వహించిన వేడుకలు దేశభక్తి నినాదాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సాహభరితంగా సాగాయి. స్వాతంత్ర్య దినోత్సవం రోజునే జన్మించిన వనజమ్మ చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరింపజేశారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు సమష్టిగా జాతీయ గీతాన్ని ఆలపించి జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. చిన్నారులు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాలను చేతబూని దేశభక్తి నినాదాలు చేస్తూ సందడి చేశారు. విద్యార్థులకు స్వాతంత్ర్యం విలువ, సమరయోధుల త్యాగాలు, దేశ అభివృద్ధిలో యువత పాత్రపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ అథావుల ఖాన్ వనజమ్మను ఘనంగా సత్కరించి, శాలువాతో సన్మానించి మెమొంటో అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున జన్మించిన ఆమె చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించడం ప్రత్యేకతగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అతావుల్లా ఖాన్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనేది ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమని, వారి త్యాగాలను ఎప్పటికీ మరచిపోకూడదన్నారు. నేటి విద్యార్థులు దేశ భవిష్యత్తు నిర్మాణకర్తలని, విద్యతో పాటు క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యతలను అలవర్చుకోవాలని సూచించారు. స్వాతంత్ర్యం మనకు లభించిన హక్కు మాత్రమే కాదని, దాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగి దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని కోరారు. విద్యార్థుల్లో ప్రతి భను వెలికి తీస్తూనే వారిలో దేశభక్తి, మానవతా విలువలు, సేవాభావాన్ని పెంపొందించేందుకు పాఠశాల తరఫున నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# బీజేపీ విజయానికి ఐక్యంగా కృషి చేయాలి

## - జిల్లా ఇన్చార్జి ఆకుల శ్రీధర్ పిలుపు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలంతా ఐక్యంగా కృషి చెయ్యాలని కాకినాడ జిల్లా ఇంచార్జి ఆకుల శ్రీధర్ పిలుపునిచ్చారు. జిల్లా నాయకులు డా. గౌరకపూడి చిన్నయ్యదొర గృహానికి ఆయన విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జిల్లాల్లో ఉన్న ఆరు మున్సిపాలిటీలలో పార్టీ సమావేశాలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. రానున్న ఎన్నికల్లో పార్టీ టికెట్ ఎవరికీ కేటాయించిన పార్టీ కార్యకర్తలు అందరూ కూటమిని కలుపుకుంటూ కష్టపడి అభ్యర్థుల విజయానికి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నాయకులు చిన్నయ్య దొర జిల్లా ఇన్చార్జ్ ఆకుల శ్రీధర్‌ను ఘనంగా సత్కరించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, రాష్ట్ర ఎన్నికల కమిటీ సభ్యులు దత్తు, సివిల్ సప్లై డైరెక్టర్ వై.మాల కొండయ్య, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట మంగరాజు, జిల్లా ఎలక్షన్ కమిటీ సభ్యులు రాంబాల వెంకటేశ్వరరావు, దాట్ల సూర్యనారాయణ రాజు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ దుర్గా మోహన్ రావు, సామర్లకోట రూరల్ అధ్యక్షులు కంచుమర్తి శ్రీనివాస్, సామర్లకోట పట్టణ అధ్యక్షులు పుప్పాల నాగ గోవింద్, జనరల్ సెక్రెటరీ జానీ మోజేష్, టౌన్ ఎస్సీ ప్రెసిడెంట్ బాల తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపురంలో "విజన్" ఉచిత వైద్య పరీక్షలు



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం పట్టణంలో పాత పెద్దాపురం నుండి పాత బస్టాండ్ వరకు విజన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సామర్లకోట - పిఠాపురం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత బీపీ షుగర్ పరీక్షలకు విశేష స్పందన లభించింది. "మన ఊరు - మన ప్రాంతం, మన జనం - మన బాధ్యత" కార్యక్రమంలో భాగంగా విజన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శేషం మహోన్నత్ ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బంది పెద్దాపురంలో పలు ప్రాంతాల్లో ఉచిత బీపీ, షుగర్ పరీక్షలను నిర్వహించారు. అలాగే సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించి పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మహోన్నత్ మీడియాతో మాట్లాడుతూ గత ఏడాది సామర్లకోట పట్టణ, మండల ప్రాంతాల్లో షుగర్, బిపి పరీక్షలను నిర్వహించడం జరిగిందన్నారు. మన ప్రాంత ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత కల్పిస్తూ ఈ ఏడాది జూన్ 2వ తేదీ నుండి పెద్దాపురం పట్టణ, మండల ప్రాంతాల్లో బీపీ, షుగర్ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తూ, పలు సూచనలను ఇవ్వడమే కాకుండా, రోగులకు అవసరమైన మందులను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సదవకాశాన్ని పెద్దాపురం పరిసర ప్రాంతాలలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విజన్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సిబ్బంది పాల్గొని సేవలు అందించారు.

# పేద విద్యార్థుల సేవలకు రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్‌కు ప్రసంశలు



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరులో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ చేసిన సేవలను జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. పేద ప్రజలకు, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరంతరం అందిస్తున్న సేవలను గుర్తించి, ట్రస్ట్ కార్యదర్శి రాజనేని రామానాయుడుకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, మంత్రివర్యులు పొంగూరు నారాయణ, జిల్లా ఎస్పీ అజిత వెజెండ్ల చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందించి అభినందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చేస్తున్న సేవలను అభినందిస్తూ, సమాజంలోని పేద, నిరుపేద వర్గాలకు అండగా నిలుస్తున్న సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

# ఒకరికి హీరో రెడీ.. ఇంకొకరికి కథ రెడీ



ఒకే సమయంలో ఇద్దరు దర్శకులు చెప్పిన రెండు మాటలు భలే కుదిరాయి. త్రివిక్రమ్‌కు సూర్యతో సినిమా చేయాలని ఉంది. కానీ ఇప్పటివరకు ఆయనకు కథ నరేట్ చేయలేదు. మరోవైపు వెంకీ అట్లూరి దగ్గర చిరంజీవి కోసం ఓ థ్రిల్లర్ ఐడియా ఉంది. కానీ ఆ కథ తీసుకుని మెగాస్టార్ దగ్గరకు వెళ్లే విషయంలో ఆయనే వెనక్కి తగ్గుతున్నాడు. ఒకరి దగ్గర హీరో రెడీ.. కథ ఇంకా రావాలి. ఇంకొకరి దగ్గర కథ రెడీ.. హీరో దగ్గరకు వెళ్లే టైమ్ రావాలి. 'విశ్వనాథ్ అండ్ సన్స్' సక్సెస్ మీట్‌లో త్రివిక్రమ్ ఈ విషయం చెప్పాడు. తన భార్య సౌజన్య సూర్యకు పెద్ద ఫ్యాన్ అని, ఆయనతో సినిమా చేయాలని తనకు ఆర్డర్ కూడా వేసిందని సరదాగా మాట్లాడాడు. తనకు కూడా సూర్యను డైరెక్ట్ చేయాలని ఉందన్నాడు. అయితే ఇప్పటివరకు సరైన కథ నరేట్ చేయలేదని చెప్పేశాడు. భవిష్యత్తులో మాత్రం ఈ కాంబినేషన్ తప్పకుండా కుదురుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశాడు. వెంకీ అట్లూరి దగ్గర లెక్క పూర్తిగా రివర్స్. చిరంజీవి కోసం తనకు ఒక సబ్జెక్ట్ ఉందని, అది థ్రిల్లర్ అని ఇటీవల చెప్పాడు. అయితే చిన్నప్పటి నుంచి చిరంజీవిని చూస్తూ పెరిగిన తనకు ఆ స్థాయి హీరోతో సినిమా చేయడం చిన్న విషయం కాదన్నది వెంకీ ఆలోచన.

అలాంటి ప్రాజెక్ట్ చేయడానికి దర్శకుడిగా తాను ఇంకా ఎదగాలని, పెద్ద బడ్జెట్‌ను కూడా ఒక్కసారిగా కాకుండా క్రమంగా హ్యాండిల్ చేసే స్థాయికి వెళ్లాలని భావిస్తున్నాడు. అందుకే కథ ఉన్నా ఇప్పుడే తొందరపడటం లేదు. ఇక్కడే ఇద్దరి మధ్య ఆసక్తికరమైన తేడా కనిపిస్తోంది. త్రివిక్రమ్‌కు పెద్ద స్టార్లతో సినిమాలు చేసిన అనుభవం ఉంది. సూర్యతో చేయాలనే కోరిక కూడా ఉంది. అయినా కాంబినేషన్ కోసం కథను ఫిక్స్ చేయడం లేదు. వెంకీకి 'లక్కీ భాస్కర్', 'విశ్వనాథ్ అండ్ సన్స్'తో మంచి ఫామ్ వచ్చింది. అయినా చిరంజీవి పేరు ఉందని తన దగ్గరున్న కథను వెంటనే పట్టాలెక్కించే ప్రయత్నం చేయడం లేదు. నిజానికి స్టార్ డైరెక్టర్ కాంబినేషన్ వార్త బయటకు వస్తే ముందు సినిమా ఎప్పుడు మొదలవుతుందనే లెక్కే ఉంటుంది. ఇక్కడ మాత్రం ఇద్దరూ ఆ స్టేజ్‌కు వెళ్లకముందే ఆగిపోయారు. ఈ రెండు సినిమాలు చివరకు జరుగుతాయా లేదా అనేది ఇప్పుడే చెప్పలేం. కానీ ఒకే టైమ్‌లో బయటకొచ్చిన ఈ రెండు మాటలు మాత్రం వర్కౌట్ అయితే బాగుంటుందని ఫ్యాన్స్ కోరిక. మరి ఎప్పటికీ ఈ కాంబో సెట్ అవుతుందో తెలియాలి అంటే మరికొంత కాలం ఆగాల్సిందే.

# ముంతాజ్ ఐకానిక్ లుక్‌ను గుర్తు చేసిన శోభిత.. ఆరెంజ్ శారీలో ఫ్యాషన్ గోల్స్!





టాలీవుడ్ హాట్ బ్యూటీ శోభితా ధూళిపాళ్ల గ్లోబల్ స్థాయిలో తనదైన స్టైల్‌తో మెప్పిస్తు సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన కొత్త ఫోటోలు ఇప్పుడు నెట్టింట సంచలనం సృష్టిస్తున్నాయి. కాంతివంతమైన ఆరెంజ్ రంగు సారీలో వింటేజ్ వైబ్స్, మోడరన్ గ్లామర్ కలగలిపిన రూపంతో అందరినీ ఆకట్టుకున్నారు. బాలీవుడ్ ఐకానిక్ నటి ముంతాజ్ క్లాసిక్ శారీ లుక్‌ను రీక్రియేట్ చేస్తూ ఆమె ఇచ్చిన పోజులు ఫ్యాషన్ ప్రియులకు సరికొత్త గోల్స్ ఇస్తున్నాయి. ఆ విశేషాలు చూద్దాం..

**ఆరెంజ్ ఛార్మింగ్‌తో కేక పెట్టిస్తున్న పిక్స్:**

పచ్చని ప్రకృతి నేపథ్యం ముందు శోభితా ఆరెంజ్ రంగు బంధేజ్ పాటర్న్ చీరలో, దానికి తగినట్లుగా డిజైన్ చేసిన బ్యాక్‌లెస్ బ్లౌజ్‌లో మెరిసిపోయారు. ఇక సూర్యాస్తమయం వెలుగులో ఆమె కట్టిన చీర, ఎంబ్రాయిడరీ బోర్డర్ కాంతివంతంగా మెరుస్తూ రాయల్ లుక్‌ను ఇచ్చాయి. ఈ ఫొటోషూట్‌లో శోభితా నవ్వు, ఆమె ఒలికించిన సొగసు కుర్రకారును మైమరపిస్తున్నాయి.

ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో వినూత్నమైన ఆ స్ఫూర్తి: ఈ ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ శోభితా రాసుకొచ్చిన క్యాప్షన్ మరింత ఆసక్తికరంగా మారింది. "ఆరెంజ్ ట్యాంగ్, పింట్రెస్ట్‌లో ముంతాజ్ చీర పిక్, సూర్యాస్తమయం, నిన్న రాత్రి ఫ్రిజ్‌లో దాచిన గాజర్ కా హల్వా, మరియు ససురాల్ గెందా పూల్ పాట.. వీటి నుంచే నాకు ఈ లుక్ స్ఫూర్తి లభించింది" అంటూ సరదాగా చెప్పుకొచ్చారు. ఇక ప్రతి అంశాన్ని తన శైలికి అనుగుణంగా మలచుకుని అద్భుతంగా మెరిశారు.

**అనురాగ్ కాశ్యప్ సినిమా నుంచి హాలీవుడ్ వరకు:**

అనురాగ్ కాశ్యప్ 'రామన్ రాఘవ్ 2.0'తో వెండితెరకు పరిచయమైన శోభితా, 'మేడ్ ఇన్ హెవెన్' వెబ్ సిరీస్‌తో విశేష ప్రసిద్ధి చెందారు. తెలుగులో 'గూఢచారి', 'మేజర్', తమిళంలో మణిరత్నం 'పొన్నియిన్ సెల్వన్', హాలీవుడ్‌లో 'మంకీ మేన్' వంటి చిత్రాలతో గ్లోబల్ గుర్తింపు తెచ్చుకున్నారు. ఇక ఇటీవల ప్రైమ్ వీడియోలో వచ్చిన తెలుగు క్రైమ్ థ్రిల్లర్ 'చీకటిలో' మూవీలోనూ అలరించిన ఆమె ప్రస్తుతం పా రంజిత్ తమిళ ప్రాజెక్ట్ 'వెట్టువం'లో నటిస్తున్నారు. బ్యూటీ పేజెంట్ విజేత నుంచి అంతర్జాతీయ నటిగా ఎదిగిన శోభితా, తెరపై నటనతోనే కాకుండా సోషల్ మీడియాలో తన వైవిధ్యమైన ఫ్యాషన్ సెన్స్‌తో ప్రతిసారీ ట్రెండ్ సెట్ చేస్తున్నారు. ఇక ముంతాజ్ ఐకానిక్ లుక్‌కి తనదైన టచ్ ఇచ్చి చేసిన ఈ ఆరెంజ్ శారీ ఫొటోషూట్ నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటోంది.

# వరుణ్ తేజ్ పవర్‌ఫుల్ హిట్.. లెక్క ఎక్కడి వరకు వెళ్లిందంటే..




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ బాక్సాఫీస్ దగ్గర మళ్లీ తన స్టామినా ఏంటో చూపించాడు. లేటెస్ట్ మూవీ కొరియన్ కనకరాజు థియేటర్లలో మంచి రెస్పాన్స్‌ను అందుకుంటోంది. పది రోజుల్లోనే ఈ సినిమా వరల్డ్ వైడ్‌గా 50.30 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసినట్లు మేకర్స్ పోస్టర్ ద్వారా క్లారిటీ ఇచ్చారు. వరుణ్ మార్కెట్‌కు తగ్గట్టుగా ఈ నంబర్స్ రావడం ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరుస్తోంది. ఒకరకంగా వరుణ్ కెరీర్‌లో ఇదొక పర్ఫెక్ట్ కమ్ బ్యాక్ అని చెప్పొచ్చు. కలెక్షన్స్ రావడం ఒక ఎత్తు అయితే సినిమా కొన్నవాళ్లు సేఫ్ అవ్వడం ఇంకో ఎత్తు. ఈ విషయంలో కొరియన్ కనకరాజు టీమ్ ఫుల్ హ్యాపీగా ఉంది. రిలీజ్ అయిన ఫస్ట్ వీకెండ్‌లోనే ఈ మూవీ బ్రేక్ ఈవెన్ టార్గెట్ ను ఈజీగా క్రాస్ చేసేసింది. ప్రస్తుతం అన్ని ఏరియాల్లోనూ డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు లాభాలు చూస్తున్నారు. సినిమా అంతా ప్రాఫిట్ జోన్ లోకి రావడంతో నిర్మాతలు కూడా మంచి ఊపు మీద ఉన్నారు. మేర్లపాక గాంధీ డైరెక్ట్ చేసిన ఈ హారర్ కామెడీ ఎంటర్టైనర్ జనాలకు భలే కనెక్ట్ అయింది. వరుణ్ తేజ్ తన రెగ్యులర్ యాక్షన్ స్టైల్ కు భిన్నంగా చేసిన పర్ఫార్మెన్స్ సినిమాకు పెద్ద ప్లస్ అయింది. దానికి తోడు కమెడియన్ సత్య తనదైన కామెడీ టైమింగ్‌తో ఎట్రాక్ట్ చేశాడు. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన సీన్స్ ఆడియన్స్‌కు మంచి కిక్ ఇస్తున్నాయి. కథలో హారర్ కంటే ఎంటర్టైన్మెంట్‌కే ఎక్కువ మార్కులు పడుతున్నాయి. ఫస్ట్ వీక్‌లో వచ్చిన బజ్‌తో ఆగిపోకుండా సెకండ్ వీక్‌లో కూడా ఈ సినిమా మంచి ఆక్యుపెన్సీ చూపిస్తోంది. ముఖ్యంగా ఇండిపెండెన్స్ డే సందర్భంగా వచ్చిన లాంగ్ వీకెండ్ హాలిడేస్ కలెక్షన్స్‌కు బాగా హెల్ప్ అయ్యాయి. సెలవుల అడ్వాంటేజ్‌తో బాక్సాఫీస్ దగ్గర నంబర్స్ ఇంత వేగంగా 50 కోట్ల మార్క్‌ను టచ్ చేశాయి. ఫ్యామిలీ ఆడియన్స్ అంతా థియేటర్లకు క్యూ కట్టడం వల్లే ఈ ఫీట్ సాధ్యమైంది. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లు కలిసి ఈ ప్రాజెక్ట్‌ను చాలా గ్రాండ్‌గా నిర్మించాయి. సినిమా కంటెంట్ మీద ఉన్న నమ్మకంతో టీమ్ ప్రమోషన్స్ విషయంలో ఎక్కడా వెనక్కి తగ్గలేదు. రిలీజ్ తర్వాత కూడా సక్సెస్ టూర్లు, వరుస ఇంటర్వ్యూలు ప్లాన్ చేస్తూ సినిమాను జనాల్లోనే ఉంచారు. ఆ పోస్ట్ రిలీజ్ ప్రమోషన్స్ కూడా కలెక్షన్స్ డ్రాప్ అవ్వకుండా గట్టిగా కాపాడాయి. ప్రస్తుతం థియేటర్లలో ఉన్న రెస్పాన్స్ చూస్తుంటే ఈ జోరు ఇప్పట్లో తగ్గేలా కనిపించడం లేదు. రాబోయే రోజుల్లో ఈ నంబర్ మరింత పెరిగే ఛాన్స్ పక్కాగా ఉంది.

# రాజమౌళి 'వారణాసి'కి మరో దర్శకుడి ఎంట్రీ.. తెరపైకి వచ్చిన కొత్త విషయం!



దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి' గురించి ఒక ఆసక్తికరమైన వార్త బయటకు వచ్చింది. ఈ భారీ ప్రాజెక్ట్ కోసం రాజమౌళితో పాటు మరో దర్శకుడు కూడా పనిచేస్తున్నారనే వార్త సినీ ప్రియుల్లో తీవ్ర కుతూహలాన్ని పెంచుతోంది. అయితే ఆయన సినిమా డైరెక్షన్‌లో కాకుండా, ఈ దృశ్యకావ్యం వెనుక ఉన్న కష్టాన్ని, మేకింగ్ విశేషాలను ఒక అద్భుతమైన డాక్యుమెంటరీగా మలిచే బాధ్యతను అందుకున్నారు. ఆ విశేషాలు చూద్దాం..

**వారణాసి మేకింగ్ వెనుక అసలు ట్విస్ట్:**

రాజమౌళి సినిమా వస్తోంది అంటేనే అభిమానులకు పండుగ. అలాంటిది 'వారణాసి' కోసం ఆయనతో పాటు మరొక దర్శకుడు పనిచేస్తున్నాడనగానే అందరిలోనూ రకరకాల అనుమానాలు మొదలయ్యాయి. కానీ ఇక్కడే ఒక అసలైన ట్విస్ట్ ఉంది. ఇక ఆ దర్శకుడు మెయిన్ సినిమాను డైరెక్ట్ చేయడం లేదు. సినిమా ఎలా తయారవుతోంది అనే దానిపై ఒక ప్రత్యేక డాక్యుమెంటరీని తెరకెక్కిస్తున్నారు.

**డాక్యుమెంటరీ కోసం విదేశీ దర్శకుడు:**

ఈ మేకింగ్ డాక్యుమెంటరీని రూపొందించడానికి జార్జియన్ దర్శకుడు గోగితా చిక్వాడ్జేను రాజమౌళి టీమ్ ప్రత్యేకంగా ఎంపిక చేసింది. ఇక గోగితాకు డాక్యుమెంటరీలు తీయడంలో మంచి అనుభవం ఉంది. ప్రసిద్ధ సినీ సమాచార సంస్థ ఐఎమ్‌డీబీ కూడా ఈ విషయాన్ని ధృవీకరించడంతో, వార్త నిజమేనని తేలిపోయింది.

**నటుల వర్క్‌షాప్స్ నుంచి షూటింగ్ వరకు:**

హాలీవుడ్ స్థాయి విజువల్ వండర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా కోసం నటీనటులు పడుతున్న శ్రమ అంతా ఇంతా కాదు. ఇక ప్రీ-ప్రొడక్షన్, నటులకు నిర్వహించిన ప్రత్యేక వర్క్‌షాప్స్, సెట్స్‌లో పడుతున్న కష్టం.. ఇలా ప్రతి చిన్న విషయాన్ని గోగితా తన కెమెరాలో బంధిస్తున్నారు. సినిమా ఆరంభం నుంచే ఈ చిత్రీకరణ మొదలైంది.

**బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ సెంటిమెంట్:**

గతంలో 'బాహుబలి' మేకింగ్ డాక్యుమెంటరీ నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కాగా ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభించింది. అలాగే 'ఆర్‌ఆర్‌ఆర్' మేకింగ్ వీడియోలు కూడా యూట్యూబ్‌లో సంచలనం సృష్టించాయి. అందుకే 'వారణాసి' మేకింగ్‌ను అంతకు మించి ప్లాన్ చేస్తున్నారు.

**వారణాసికి భారీ బిజినెస్ ప్లాన్:**

గ్లోబల్ స్థాయిలో వారణాసి విడుదలయ్యాక, దాని మేకింగ్ డాక్యుమెంటరీకి కూడా విపరీతమైన క్రేజ్ ఉంటుందని జక్కన్న అంచనా వేస్తున్నారు. అందుకే డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ఈ మేకింగ్ డాక్యుమెంటరీతో కలిపి భారీ ధరకు విక్రయించేలా ఓ మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసినట్లు టాలీవుడ్‌లో ప్రచారం జరుగుతోంది.

ఇక సినిమా నిర్మాణంలోనే కాకుండా, దాని ప్రమోషన్స్, బిజినెస్ వ్యూహాల్లోనూ రాజమౌళి రూటే వేరు అని ఈ కొత్త విషయం మరోసారి నిరూపించింది. వారణాసి తెరపై సృష్టించబోయే సంచలనం ఒకెత్తయితే, ఈ మేకింగ్ డాక్యుమెంటరీ ఇచ్చే అనుభూతి మరొకటి కానుంది.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో ఆదిత్య విద్యార్థులు

**- అంతర్జాతీయ కరాటే పోటీలో ఉత్తమ ప్రతిభ - అభినందించిన ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి - హర్షం వ్యక్తం చేసిన యాజమాన్యం కడియాల వెంకట్, ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి**








**ఎటపాక, (రాజధాని వార్తలు):** ఎటపాక తోటపల్లి గ్రామంలో శ్రీ ఆదిత్య స్కూల్ విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగిన ప్రతిభను వెలికి తీయాలని త ద్వారా వారిలో పట్టుదల పెరగడంతో పాటు వివిధ స్థాయిల్లో రాణిస్తారని ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి అన్నారు. ఏప్రిల్ 26న హైదరాబాద్‌లో విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, జేఆర్ ఇంటర్నేషనల్ తైక్వాండో అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ కరాటే ప్రదర్శనలో ఎటపాక మండలం తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ లో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో 1,212 మంది పాల్గొన్నారు. కాగా ఆదిత్య స్కూల్ తరుపున పాల్గొన్న ముగ్గురు విద్యార్థులు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించారు. ఈ నేపథ్యంలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఎటపాక మండలం పర్యటనలో భాగంగా త్రిపుర పెంటవీడులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసే కార్యక్రమంలో అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని నియోజక వర్గం పేరు నిలబెట్టి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లో స్థానం పొందిన తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ విద్యార్థులు పునుగు పాటి సాయి అనన్య, పులుసు దీప్తి, తొమ్మిదేళ్ళ చిన్న వయసులోనే రోహిత్ కరాటేలో అద్భుత ప్రతిభ కనబరిచి గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించిన రోహిత్ వర్మ ను ప్రశంసించారు.. విద్యార్థుల ప్రతిభను గుర్తిస్తూ వారి భవిష్యత్తుకు దోహదపడుతున్న యాజమాన్యం కడియాల వెంకట్ ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మిలను అభినందించారు. ఇలాంటి విద్యార్థులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ముందుగా పిల్లల్లో ప్రతిభను గుర్తించాలని గుర్తు చేశారు. అనంతరం గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లో సాధించిన ప్రశంస పత్రం, మెడల్ అందజేశారు. అనంతరం కరెస్పాండెంట్ వెంకట్ ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ పాఠశాలలో గత తొమ్మిదేళ్లుగా ఉచితంగా కరాటే శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. అవకాశాలను అందించుకోవాలని, తల్లిదండ్రుల భాగస్వామ్యం అవసరమన్నారు. కరాటే మాస్టర్ ముత్తు తేజ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**- మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను ఆయన కార్యాలయంలో కలిసి పోస్టల్ అధికారులు జాతీయ జెండాను "కొండపల్లి"కి అందజేత - పోలీస్ స్టేషన్ వద్ద ర్యాలీలో పాల్గొని దేశం పట్ల తనకున్న భక్తి, గౌరవాన్ని చాటి చెప్పిన ఎస్.ఐ కే.కిరణ్ కుమార్ నాయుడు**



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం గజపతినగరంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా స్థానిక సబ్ పోస్ట్ ఆఫీస్ నుంచి ఆర్‌టీసీ కాంప్లెక్స్ వరకు జాతీయ జెండాలతో, దేశభక్తి నినాదాలతో ర్యాలీ నగర వీధుల్లో ఉత్సాహంగా సాగింది. ర్యాలీలో భాగంగా నాలుగు రోడ్ల కూడలి వద్ద సిబ్బంది మానవ హారం చేపట్టారు. పోస్టల్ ఇన్‌స్పెక్టర్ బి.ఉపేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో పోస్టల్ శాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తిని చాటారు. సబ్-ఇన్‌స్పెక్టర్ కె.కిరణ్ కుమార్ నాయుడు పోలీస్ స్టేషన్ వద్ద ర్యాలీలో పాల్గొని జాతి పట్ల ఆయనకున్న గౌరవాన్ని చాటి చెప్పారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో పోస్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు ఇండక్షన్ స్టవ్‌లు అందజేత

**- స్టవ్‌లను అందజేసిన టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి**

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** అంగన్వాడీల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్ర టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి అన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీలకు శుక్రవారం ప్రాజెక్ట్ స్థాయి సమావేశం జరిగింది. అందులో భాగంగా కొత్తగా వచ్చిన ఇండక్షన్ స్టవ్‌లను ఆమె అంగన్వాడీ కార్యకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సి.డి.పి.ఓ ఎం.రాజేశ్వరి, మార్కెట్ కమిటీ చైర్మన్ పి వి వి గోపాలరాజు, పర్యవేక్షకులు శకుంతలమ్మ, జానకి, శ్యామలత తదితరులు పాల్గొన్నారు.



# ప్రగతి సంస్థకు ప్రశంసా పురస్కారం





**తిరుపతి, (రాజధాని వార్తలు):** తిరుపతి జిల్లా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అత్యుత్తమ ప్రతిభ కనబరచిన ప్రభుత్వ ఉద్యోగులకు, ఎన్జీవోలకు ప్రత్యేక ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ పురస్కారాల ప్రధానంలో భాగంగా తిరుపతి జిల్లాలో బాలల హక్కులు, బలహీన వర్గాల అభివృద్ధి కొరకు చేసిన విశేషమైన కృషికి ప్రగతి సంస్థకు ఈ అవార్డును అందజేశారు. ప్రగతి సంస్థ రేణిగుంట, ఏర్పేడు, శ్రీకాళహస్తి, తొట్టంబేడు, కేవీబి పురం, వరదయ్యపాలెం మండలాల్లో డ్రాపౌట్స్, బాలకార్మికులను బడిలో చేర్పించడం, బాల్య వివాహాలను అడ్డుకోవడం, బాలల సంఘాల ద్వారా పిల్లలకు లైఫ్ స్కిల్స్, కెరీర్ కౌన్సిలింగ్ అందిచడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. ప్రభుత్వ పాఠశాలల్లో స్టెమ్ ల్యాబ్స్ ఏర్పాటు చేయడం, అంగన్వాడీ కేంద్రాలకు ప్లే మెటీరియల్ ఇవ్వడం, మొదలగు కార్యక్రమాల ద్వారా పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నది. ఈ నేపథ్యంలోనే 80వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రశంసా పురస్కారాలకు ప్రగతి సంస్థ ఎంపికైంది. ఈ సందర్భంగా ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ మాట్లాడుతూ తమకు లభించిన గుర్తింపుకు హర్షం వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు ఈ అవార్డును తీసుకోవడం తమకు చాలా ప్రత్యేకమని, ఈ అవార్డు మా బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ కె. నారాయణ, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్, మండల కో ఆర్డినేటర్లు జయలక్ష్మి, శిరీష, బోస్, చంద్రశేఖర్, ప్రభాకర్, సిబ్బంది రామచంద్ర, సురేష్, సుమలత, మురగయ్య పాల్గొన్నారు.

# ప్రియుడే హంతకుడు

**- సీ.ఐ ఎస్.సన్యాసినాయుడు, ఎస్.ఐ కే.కిరణ్ కుమార్ నాయుడు**









**గజపతినగరం, (రాజధాని వార్తలు):** ఒడిశాలో నమోదైన హత్య కేసు దర్యాప్తులో భాగంగా గజపతినగరం మండలంలోని మరుపల్లి సమీపంలోనీ మామిడి తోటలో పాతి పెట్టిన ఓ యువతి మృతదేహాన్ని శుక్రవారం పోలీసులు వెలికి తీశారు. ఈ కేసుకి సంబంధించి గజపతినగరం సబ్ ఇన్స్పెక్టర్ కే.కిరణ్ కుమార్ నాయుడు శుక్రవారం అందించిన వివరాలు ప్రకారం, ఒడిశా రాష్ట్రం సిమ్లిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసు దర్యాప్తులో భాగంగా ఆ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అజిత ఆధ్వర్యంలో గజపతినగరం పోలీస్ స్టేషన్కు వచ్చి పోలీసులను శుక్రవారం ఆశ్రయించారు. తమ వద్ద నమోదైన హత్య కేసుకి సంబంధించిన వివరాలు తెలిపారు. నిందితుడు మోహన్ కిల్లా ఇచ్చిన సమాచారంతో ఒడిస్సా, గజపతినగరం పోలీసులు సంయుక్తంగా మృతదేహాన్ని మండలంలోని మరుపల్లి సమీపంలో గల పెట్రోల్ బంకు వద్ద ఉన్న మామిడి తోటలో పాతి పెట్టినట్లు గుర్తించారు. దీంతో గజపతినగరం పోలీసుల సహకారంతో పాటు మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ (తాసిల్దార్) సమక్షంలో, ఒడిశా నుంచి వచ్చిన పోలీసు అధికారులు, ప్రాంతీయ ఫోరెన్సిక్ అధికారులు, మృతురాలి కుటుంబ సభ్యులు, స్థానిక పెద్దల సమక్షంలో నిందితుడు మృతదేహాన్ని పాతిపెట్టిన స్థలాన్ని చూపించాడు. అనంతరం అక్కడ తవ్వకాలు చేపట్టి మృతదేహాన్ని వెలికి తీశారు. ఒడిశా రాష్ట్రం కోరాపుట్ జిల్లా దశవంతుపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని డంబో, తునకల్ గ్రామానికి చెందిన అల్బీన గరుడ (22) గత రెండేళ్లుగా మోహన్ కిల్లాతో సహ జీవనం సాగిస్తుంది. ఈ క్రమంలో జూలై 28న ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఆ సమయంలో మోహన్ కిల్లా అల్బీనను హతమార్చినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. అనంతరం మృతదేహాన్ని రాష్ట్రంలోని విజయనగరం జిల్లా గజపతినగరం మండలం మరుపల్లి సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద ఉన్న మామిడి తోటకు జూలై 29న తీసుకొచ్చి పాతిపెట్టినట్లు నిందితుడు మోహన్ కిల్లా పోలీసుల విచారణలో వెల్లడించాడు. అయితే, అల్బీన తండ్రి బెనూధర్ గరుడకు మోహన్ కిల్లాపై అనుమానం రావడంతో అతడే తన కుమార్తెను హత్య చేసి ఉంటాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు మోహన్ కిల్లాను అదుపులోకి తీసుకుని విచారించగా, హత్య చేసినట్లు ఒడిస్సా పోలీసుల ఎదుట మోహన్ కిల్లా నేరాన్ని అంగీకరించాడు. దీంతో మృతదేహాన్ని గజపతినగరం మండలంలో పాతిపెట్టినట్లు నిందితుడు వెల్లడించడంతో అక్కడి పోలీసులు, గజపతినగరం పోలీసులు సహకారంతో మృతదేహాన్ని వెలికి తీశారు.

# విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ సేవా పథకం, మై భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగురవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో 400 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది జాతీయ జెండాను చేతబూని "వందేమాతరం", "భారత్ మాతాకీ జై" వంటి దేశభక్తి నినాదాలతో ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంతో విశ్వవిద్యాలయ ప్రాంగణం దేశభక్తి, జాతీయ సమైక్యతా స్ఫూర్తితో మార్మోగింది. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. జాతీయ జెండా కేవలం ఒక వస్త్రం కాదని, అది దేశ గౌరవం, స్వాతంత్ర్యం, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటా జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువతలో దేశభక్తి, జాతీయ భావన, దేశం పట్ల బాధ్యతను పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో కీలకమని తెలిపారు. విద్యార్థులు దేశ అభివృద్ధిలో భాగస్వాములై, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని వైస్ ఛాన్సలర్ ఆకాంక్షించారు. జాతీయ సమైక్యతను, దేశభక్తిని ప్రతిబింబించేలా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఈ ర్యాలీ అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి వీరారెడ్డి, ఆచార్య యం హుస్సేనయ్య, యన్ ఎస్ ఎస్ సమన్వయకర్త డా అల్లం ఉదయ శంకర్, అధికారులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు, మై భారత్ ప్రతినిధులు, విద్యార్థులు, పరిశోధకులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో అక్టోబర్ 16 నుండి 18 వరకు బిఎస్ఆర్ ఏ టు జడ్ బిజినెస్ ఎక్స్‌పో






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని స్థానిక వి ఆర్ కాలేజ్ మైదానం నందు అక్టోబర్ 16 నుండి 18 వరకు మూడు రోజులపాటు బిఎస్ఆర్ ఏ టు జెడ్ బిజినెస్ ఎక్స్పో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ముఖ్యఅతిథులు అయినా శివాజీ యూత్ ఫౌండేషన్ చైర్మన్ మోపులు భాస్కర్ నాయుడు హెచ్ ఎన్ ఆర్ కళ్యాణమండపం రియాజ్, బి ఎస్ ఆర్ ఈవెంట్ ప్లానర్ బాల శ్రీనివాసులురెడ్డి, బాణ శేఖర్ రెడ్డి, బిఎంఆర్ సంజీవ్ యాదవ్ ముఖ్య అతిథులు చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు నగరంలో మూడు రోజుల పాటు అన్ని రకాల ఉత్పత్తులు, రియల్ ఎస్టేట్, అన్ని రకాల వ్యాపారాలకు సంబంధించి ఎక్స్పో నిర్వహిస్తున్నట్లు కావున నెల్లూరు జిల్లా ఉత్పత్తిదారులు, వ్యాపారస్తులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేఖర్ రెడ్డి, జాలి బాయ్, రాజా, శర్వాణి, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# స్వాన్ సంస్థ ఆధ్వర్యంలో 24వ నెల నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని నోవా బ్లడ్ సెంటర్ నందు ఆదివారం స్వాన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రతీ నెల నిర్వహిస్తున్న సేవా కార్యక్రమంలో భాగంగా, 24వ నెల కాన్సర్‌తో బాధపడుతున్న తిరుపతయ్యకు నిత్యావసర సరుకులతో పాటు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా శివాజీ యూత్ ఫౌండేషన్ చైర్మన్ మోపూరు భాస్కర్ నాయుడు, కాసా మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ మెడికల్ కౌన్సెలర్ గల్లా కృష్ణ పాల్గొని స్వాన్ ఆర్గనైజేషన్ అందిస్తున్న నిరంతర సేవలను కొనియాడారు. కాన్సర్ బాధిత కుటుంబాలకు ప్రతినెలా అండగా నిలుస్తూ, నిత్యావసర సరుకులు మరియు ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వాన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు నీలకంఠం భాను తేజారెడ్డి, మోపూరు కార్తికేయ నాయుడు, జనార్ధన్, తేజస్వి, రవి ఆర్యన్, హేమంత్, షణ్ము, అఖిల్, భార్గవ్, చందు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఇండిపెండెన్స్ డే చెస్ పోటీలు ప్రారంభం







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని స్థానిక ఎంజి మాల్ నందు జాతీయ స్థాయి ఇండిపెండెన్స్ డే కప్ చెస్ అసోసియేషన్ ఆఫ్ అమరావతి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి 150 మంది జాతీయ క్రీడాకారులు పాల్గొన్నారు.


ఈ కార్యక్రమానికి నెల్లూరు నగరానికి చెందిన ఎస్‌బి హోమ్స్ ఫర్నిచర్ వారు సహాయ సహకారాలు అందించారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయి పోటీలను నెల్లూరులో నిర్వ హిస్తామని తెలియజేశారు ఈ పోటీలు సేటు నో డ్రగ్స్ అనే క్యాప్షన్‌తో నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్, మధుసూదన్ రెడ్డి, గోపీనాథ్, సుబ్బనాచారి, తదితరులు పాల్గొన్నారు.






# బుచ్చిరెడ్డిపాలెం రూరల్ సర్కిల్ కార్యాలయం, కొడవలూరు పోలీస్ స్టేషన్‌లో జిల్లా ఎస్పీ డా. అజితా వేజెండ్ల, ఐపిఎస్ ఆకస్మిక తనిఖీలు



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజలకు మరింత నాణ్యమైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా ఎస్పీ డా. అజితా వేజెండ్ల, ఐపిఎస్ ఆదివారం నెల్లూరు రూరల్ సబ్ డివిజన్ పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం రూరల్ సర్కిల్ కార్యాలయం మరియు కొడవలూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

తనిఖీలో ప్రధానంగా పరిశీలించిన అంశాలు:

పోలీస్ స్టేషన్‌లోని కేసు రికార్డులు, వివిధ రిజిస్టర్లు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతిని జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లు, అనుమానిత వ్యక్తుల కదలికలపై నిఘా మరింత పటిష్టం చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని నేరాల ధోరణి, సున్నిత ప్రాంతాలు, ప్రధాన రహదారులు, కీలక కూడళ్లు, గ్రామాల వారీగా నేర పరిస్థితులను సమీక్షించారు. బీట్ వ్యవస్థ, రాత్రి గస్తీలు, వాహన తనిఖీలు, విజిబుల్ పోలీసింగ్ మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. నేరాలు జరిగే అవకాశమున్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రివెంటివ్ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు, డ్రోన్ సర్వైలెన్స్, సాంకేతిక ఆధారిత నిఘా విస్తృతంగా వినియోగించాలని సూచించారు.

**పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి**

పెండింగ్‌లో ఉన్న కేసులను నిర్దేశిత గడువులో నాణ్యమైన దర్యాప్తుతో పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులకు సంబంధించిన కేసులతో పాటు ఆస్తి నేరాలు, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నేరస్తులకు శిక్ష పడేలా శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలను సేకరించి దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు.

**గ్రామీణ ప్రాంతాల్లో నిఘా బలోపేతం**

గ్రామాల్లో పల్లెనిద్ర, కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకోవాలని సూచించారు. ప్రధాన కూడళ్లు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలు, నేరాలకు ఆస్కారం ఉన్న ప్రదేశాల్లో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్స్‌లలో సిసిటివి కవరేజీని పెంచేందుకు ప్రజల సహకారం తీసుకోవాలని ఆదేశించారు. డ్రోన్ సర్వైలెన్స్, సిసిటివిలు, సాంకేతిక ఆధారిత నిఘా వ్యవస్థలను నేరాల నివారణలో సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు.

**ప్రజలకు మర్యాదపూర్వకంగా, సత్వర పోలీసింగ్:**

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, చట్టపరమైన పరిష్కారం కోసం సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు. రిసెప్షన్ నిర్వహణ, స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, డిజిటల్ రికార్డుల నవీకరణ, సీజ్ చేసిన వాహనాల భద్రత తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల నిర్మూలన, మహిళలు మరియు చిన్నారుల భద్రత, రోడ్డు భద్రతపై గ్రామాలు, విద్యాసంస్థలు, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

**సిబ్బంది సంక్షేమంపై ఆరా:**

పోలీసు అధికారులు, సిబ్బందితో జిల్లా ఎస్పీ సమావేశమై వారి సంక్షేమం, విధి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, పని పరిస్థితులపై ఆరా తీశారు. సిబ్బంది సమస్యలను సంబంధిత అధికారులు పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పోలీసు సిబ్బంది క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు విశ్వసనీయమైన పోలీసింగ్ అందించాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరి జ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని నేర నియంత్రణ, ప్రజా భద్రతలో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ ఆకస్మిక తనిఖీలో నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు, బుచ్చి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్, ఎస్‌బీ-1 సీఐ దశరథ రామారావు, కొడవలూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ సిహెచ్. కోటిరెడ్డి తదితర అధికారులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పేద రోగులకు సీఎం సహాయనిధి కొండంత భరోసా

## - 198 మంది లబ్ధిదారులకు రూ.1.47 కోట్లు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం, (రాజధాని వార్తలు):** తీవ్ర ఆరోగ్య సమస్యలతో వైద్య సహాయం పొం దుతున్న పేద ప్రజల కష్టాలను గుర్తించి ఆదుకోవడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం ముందుంటారని ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు అన్నారు. లక్షలాది రూపాయల వైద్య ఖర్చులతో కృంగిపోతున్న పేద కుటుంబాలకు ఈ నిధి కొండంత భరోసానిస్తోంది" అనికొనియాడారు. అమలాపురం హౌసింగ్ బోర్డు కాలనీలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ పరిధిలో 198 మంది లబ్ధిదారులకు రూ.1,47,24,287 (కోటి 47 లక్షల 24 వేల 287 రూపాయలు) విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన గురువారం పంపిణీ చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం చంద్రబాబు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో వైద్య సాయం, సంక్షేమ ఫలాలు అందించడానికి తమ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి ముఖ్య నాయకులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# "వేస్ట్-టు-ఎనర్జీ ప్లాంట్" గోదావరి పుష్కరాల నాటికి పూర్తి



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** కాకి నాడ జిల్లాలోని పెద్దాపురం మండలం ఆనూరులో నిర్మాణంలో ఉన్న "అర్బన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్"ను రానున్న గోదావరి పుష్కరాల నాటికి అందుబాటులోకి తీసుకు రానున్నట్లు రాష్ట్ర మున్సి పల్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, వనమాడి కొండబాబు తదితరులతో కలిసి ప్లాంట్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. రాష్ట్రంలో ప్రతిరోజూ సేక రించే వ్యర్థాలను విద్యుత్‌గా మార్చేందుకు 9 భారీ వేస్ట్-టు-ఎనర్జీ ప్లాంట్లను వేగంగా నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. కాకినాడ ప్రాంతంలో రోజుకు సుమారు 1,200 టన్నుల వ్యర్థాలను ప్రాసెస్ చేసి విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్లాంట్‌ను అభివృద్ధి చేస్తు న్నట్లు పేర్కొన్నారు. చెత్తను వర్గీకరించి రీసైక్లింగ్, సేంద్రీయ ఎరువుల తయారీ చేపడుతూ, భూగర్భ జలాల కాలుష్యాన్ని నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఈ ప్లాంట్ దోహద పడుతుందని, ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించి సహకరించాలని కోరారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- , అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎస్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్స్ కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి శారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

## RAJADHANIVARTALU.COM
## 9440662699


# జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తా...

## - ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని హామీ - ఘనంగా ఏపిడబ్ల్యూజెఫ్ 70 వసంతాల వేడుకలు
## - 'పత్రికా రంగం-నాడు, నేడు' అంశంపై సదస్సు - నూతన లోగో, సావనీర్ ఆవిష్కరణ

**విజయవాడ, (రాజధాని వార్తలు):** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఏపిడబ్ల్యూజె 70వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవాడలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ వద్ద ఏపిడబ్ల్యూజెఎఫ్ ప్రతినిధులు సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవ సభకు ఏపిడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి. సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ సెక్రటరీ జనరల్ డి. సోమసుందర్, ఐజేయూ నాయకుడు సిన్హా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఏపిడబ్ల్యూజె 70వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని "పత్రికా రంగం-నాడు, నేడు" అనే అంశంపై సదస్సు నిర్వహించారు. నాటి ముద్రిత పత్రికల నుంచి నేటి ఎలక్ట్రానిక్, డిజిటల్, సామాజిక మాధ్యమాల వరకు పత్రికా రంగంలో వచ్చిన మార్పులు, జర్నలిజం విలువలు, మీడియా విశ్వసనీయత, వృత్తిపరమైన సవాళ్లు, జర్నలిస్టుల బాధ్యతలపై వక్తలు మాట్లాడారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా జర్నలిస్టులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూనే వాస్తవికత, నిష్పాక్షికత, వృత్తి విలువలను కాపాడుకోవాల్సిన అవసరాన్ని వారు ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఐజేయూ సెక్రటరీ జనరల్ డి.సోమసుందర్, ఏపిడబ్ల్యూజె అధ్యక్షుకు ఐ వీ సుబ్బారావు సమక్షంలో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, ఐజేయూ నాయకుడు సిన్హా ఏపిడబ్ల్యూజె 70 వసంతాల నూతన లోగోను ఆవిష్కరించి, సంఘ చరిత్ర, పోరాటాలు, విజయాలను వివరిస్తూ ప్రచురించిన సావనీర్‌ను విడుదల చేశారు. సభకు అధ్యక్షత వహించిన ఐ.వి. సుబ్బారావు మాట్లాడుతూ ఏపిడబ్ల్యూజె 70వ వార్షికోత్సవ ప్రాధాన్యాన్ని, ఏడు దశాబ్దాల సంఘ ఉద్యమ ప్రస్థానాన్ని వివరించారు. పత్రికా స్వేచ్ఛ పరిరక్షణతోపాటు జర్నలిస్టుల వృత్తిపరమైన హక్కులు, ఉద్యోగ భద్రత, సంక్షేమం కోసం ఏపిడబ్ల్యూజె నిరంతరం పోరాటాలు నిర్వహించిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న కొత్త సమస్యలపై కూడా సంఘం ఉద్యమించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఐజేయూ సెక్రటరీ జనరల్ డి. సోమసుందర్ మాట్లాడుతూ ప్రస్తుత







జర్నలిజం స్థితిగతులు, మీడియా రంగంలో వస్తున్న మార్పులు, జర్నలిస్టు సంఘాల ఉద్యమ నేపథ్యాన్ని వివరించారు. పత్రికా స్వేచ్ఛ, వృత్తి భద్రత, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం సాగిన సంఘటిత ఉద్యమాల ప్రాధాన్యాన్ని తెలియజేశారు. సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ మాధ్యమాల విస్తరణ నేపథ్యంలో జర్నలిజం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, వృత్తి విలువలు, విశ్వసనీయతను కాపాడుకోవాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందని పేర్కొన్నారు. ఏపిడబ్ల్యూజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంచల జయరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అపరిష్కృత సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, హత్యలు, ప్రమాదాల కారణంగా మరణించే జర్నలిస్టుల కుటుంబాలకు రూ.25 లక్షల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులతోపాటు వారి కుటుంబ సభ్యులకు సమగ్ర వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైలు ప్రయాణాల్లో జర్నలిస్టులకు గతంలో అమలైన రాయితీలను పునరుద్ధరించాలని, జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, గృహవసతి సమస్యలను పరిష్కరించాలని జయరాజ్ విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల పదవీ విరమణ వయసును 58 నుంచి 65 సంవత్సరాలకు పెంచాలని, ప్రతి జర్నలిస్టుకు రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ డిమాండ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి అమలయ్యేలా సహకరించాలని కోరుతూ ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావులకు ఏపిడబ్ల్యూజె ప్రతినిధులు వినతిపత్రాలు అందజేశారు. ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని మాట్లాడుతూ దేశం 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకున్న వెంటనే 70వ ఏపిడబ్ల్యూజె ఉత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. జర్నలిజం పుట్టిందే విజయవాడ గడ్డపై అన్నంతగా ఈ నగరానికి పత్రికా రంగంతో అవినాభావ సంబంధం ఉందని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విలువలతో కూడిన జర్నలిజం క్రమంగా తగ్గిపోతుండటం ఆందోళన కలిగిస్తోందని కేశినేని శివనాథ్ అన్నారు. ఒకప్పుడు పత్రికా రంగమే ప్రధాన సమాచార వ్యవస్థగా ఉండేదని, ఆ తరువాత ఎలక్ట్రానిక్ మీడియా, ప్రస్తుతం సామాజిక మాధ్యమాలు దానికి తోడయ్యాయని చెప్పారు. త్వరగా వార్తలను అందించాలనే పోటీలో కొన్నిసార్లు అవాస్తవాలు ప్రచారంలోకి వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిజం కంటే అబద్ధమే వేగంగా ప్రజల్లోకి వెళ్తున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. గతంలో ఒక వార్త రాసే ముందు సంబంధిత వ్యక్తుల వివరణ తీసుకునే సంప్రదాయం ఉండేదని, ప్రస్తుతం ఆ పద్ధతి చాలా వరకు కనుమరుగవుతోందని ఎంపీ వ్యాఖ్యానించారు. ఒకప్పుడు ప్రజలు ఉదయం ఐదు గంటలకే నిద్రలేచి పత్రిక కోసం ఎదురుచూసేవారని, డిజిటల్ యుగం వచ్చిన తరువాత సమాచారమంతా చరవాణుల్లోనే అందుబాటులోకి వచ్చిందన్నారు. వాస్తవాలను ప్రతిబింబించాల్సిన వార్తలు కొన్ని సందర్భాల్లో పక్కదారి పడుతున్నాయని పేర్కొన్నారు. ఒకప్పుడు తమపై వార్త వస్తుందంటే రాజకీయ నాయకులు భయపడేవారని, నాణ్యమైన, వాస్తవాధారిత వార్తలు తగ్గిపోవడంతో ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదని కేశినేని శివనాథ్ అన్నారు. వార్తల కంటే వివాదాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని, కొన్ని సందర్భాల్లో వార్తల విశ్వసనీయతను తామే ప్రశ్నించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని చెప్పారు. "జర్నలిస్టులకు మేము ఎప్పుడూ గౌరవం ఇస్తాం. జర్నలిస్టులు కూడా ప్రజలకు ఉపయోగపడే మంచి వార్తలను, సత్యాలను వెలుగులోకి తీసుకురావాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీడియాకు ఎంతో ప్రాధాన్యం ఇస్తారు" అని తెలిపారు. ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ జర్నలిజం అనేక సవాళ్లతో కూడుకున్న వృత్తి అని పేర్కొన్నారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా నిరంతరం పనిచేసేది జర్నలిస్టులేనని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం విస్తరించిన తరువాత ఎవరు వేగంగా సమాచారాన్ని అందిస్తే వారికే ప్రాధాన్యం లభిస్తున్నప్పటికీ, ఆ వేగంతోపాటు వార్తల విశ్వసనీయతను కూడా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఒకప్పుడు పత్రిక చదివిన తరువాతే దేశంలో, రాష్ట్రంలో ఏం జరుగుతోందో ప్రజలకు తెలిసేదని బోండా ఉమ గుర్తుచేశారు. ప్రస్తుతం తాము మాట్లాడకపోయినా మాట్లాడినట్లుగా కొన్ని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారని అన్నారు. డిజిటల్ యుగంలో వాస్తవాల కంటే అవాస్తవాలు ఎక్కువగా వ్యాప్తి చెందుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కనీస నమోదు, బాధ్యత లేకుండా కొన్ని యూట్యూబ్ ఛానళ్లు నిర్వహిస్తూ, తమకు నచ్చిన విధంగా వార్తలను ప్రసారం చేస్తున్నాయని విమర్శించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని బోండా ఉమ హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా జర్నలిస్టుల సమస్యలపై సానుకూలంగా స్పందిస్తారని చెప్పారు.

ఏపిడబ్ల్యూజె ప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రిని కలిసి సమస్యలను వివరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. విజయవాడ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే "మీట్ ది ప్రెస్" కార్యక్రమంలో పాల్గొనేందుకు తాను, ఎంపీ కేశినేని శివనాథ్ సిద్ధంగా ఉన్నామని, అనుకూలమైన సమయాన్ని నిర్ణయిస్తే జర్నలిస్టులు అడిగే ప్రశ్నలకు తప్పకుండా సమాధానాలు ఇస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో ఐజేయూ కార్యవర్గ సభ్యుడు కూన అజయ్‌బాబు, ఏపీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షులు స్వాతి ప్రసాద్, చావా రవి, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏచూరి శివ, చిన్న పత్రికల సంఘం ప్రధాన కార్యదర్శి సీహెచ్. రమణారెడ్డి, ఏపీయూడబ్ల్యూజే విజయవాడ అర్బన్ కమిటీ కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు, విజయవాడ ప్రెస్‌క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజుతోపాటు యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ పత్రికలు, ప్రసార మాధ్యమాలకు చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్టు ఎస్.కె.బాబును, మరికొంతమంది జర్నలిస్టులను ఈ సందర్భంగా సన్మానించారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005,AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan